గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 325 * హైద్రాబాదు 12—12—1963 గురువారం * 4 పేజీలు 7 నయాపైసలు

101914

రామగుండంలో ధర్మల్ విద్యుత్ కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబరు 11

ఆంధ్రప్రదేశ్‌లోని రామగుండంలో 2 లక్షల కిలోవాట్ల ధర్మల్ విద్యుదుత్పాదక కేంద్రాన్ని ఏర్పరచుటకు డాక్టరు ధర్మతేజ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించినదని దీనినిగూర్చి ఒప్పందాన్ని చేసుకొనడానికయి విదేశీయ సంస్థలతో సంప్రదింపులు జరగాల్సి ఉన్నదని నేడు రాజ్యసభలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టరు కె.ఎల్. రావు తెలిపారు.

ఈ విద్యుత్ కేంద్ర స్థాపనకు రు. 14.5 కోట్లు వ్యయం కాగలదని అంచనా.

కృష్ణా, గోదావరి జలాల వివాద పరిష్కారం సంప్రదింపుద్వారానే

మధ్యవర్తిత్వానికి నివేదించాల్సిన అవసరంలేదని డాక్టర్ కె. ఎల్. రావు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 11

కృష్ణా-గోదావరి నదీజలాల వివాదాన్ని మధ్యవర్తిత్వానికి నివేదించుమని మహారాష్ట్ర ప్రభుత్వము సూచించినదని నేడు రాజ్యసభలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిమంత్రి డా॥ కె. ఎల్. రావు తెలిపారు.

భారత ప్రభుత్వము ఈవివాదాన్ని సంప్రదింపుల ద్వారానే పరిష్కరించవచ్చని మధ్యవర్తిత్వానికి పోవలసిన అవసరము లేదని భావిస్తున్నదనిగూడా వీరు స్పష్టము చేశారు.

శ్రీ బి. డి. కోత్రాగాడే వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి పై విధముగా తెలిపారు. కేంద్రప్రభుత్వము సంప్రదింపులద్వారా ఈ వివాదాన్ని పరిష్కరించడానికి ఎంతకాలం పడుతుంది అన్న ప్రశ్నకు శ్రీ రావు ఈమధ్య ప్రభుత్వము పరిష్కరించిన పరిశోయ పిశాచాల దృష్ట్యా కృష్ణా గోదావరి జలాల వివాదంతోగూడా [illegible] పాటించవచ్చన్నారు.

[illegible] శ్రీ మరళుశానిపై గోదావరిలోని మిగులు జలాన్ని గూర్చి [illegible] విశదాలు చేరిస్తు [illegible] ఈ విశదాలు అంతిమ తర్వాత [illegible] వివాదముతో [illegible] పరిశీలించి శ్రీ కె.ఎల్. రావు [illegible].

[illegible] కృష్ణా గోదావరి నదుల ప్రాజెక్టుల భవిష్యత్తు నిరోధించబడదని శ్రీ దేవకీనందన్ నారాయణకు డాక్టరు రావు హామీ ఇచ్చారు.

ఈ వివాదాన్ని మధ్యవర్తిత్వానికి నివేదించుటకు ప్రభుత్వము ఎందుకు అంగీకరించడములేదని అడుగగా అట్టి అవసరములేదని సంప్రదింపుల ద్వారా పరిష్కరించవచ్చని భారతప్రభుత్వము భావిస్తున్నదన్నారు.

రైల్వేసిబ్బందికి గృహ వసతి కల్పనకు ఏటా రు- 1 కోటి ఖర్చు

అనంతపూర్, డిసెం 11

గుంతకల్‌లో నూతనముగా నిర్మితమయిన వివేకానంద రైల్వే హౌసింగ్ కాలనీకి సదరన్ రైల్వేల జనరల్ మేనేజర్ శ్రీ పాన్. డి. సింగ్ ప్రారంభోత్సవం చేశారు. రైలు మార్గాలను, స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచాలని ఆయన రైల్వే సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. సిబ్బందికి గృహ వసతి కల్పన నిమిత్తం ఏటా సదరన్ రైల్వే కోటి రూపాయలు, సిబ్బందికి విద్య, వైద్య, విరామ సౌకర్యాల కల్పనకు 50 లక్షలు ఖర్చు చేస్తున్నదని ఆయన చెప్పారు.

గ్వాలియర్ క్రీడా పోటీలకు ఉస్మానియా జట్టు

హైద్రాబాద్, డిసెం 11

గ్వాలియర్‌లో డిసెంబరు 20వ తేదీ నుండి "అఖిలభారత అంతర్విశ్వ విద్యాలయ పోటీలు" నిర్వహించబడుతున్నాయి. ఉస్మానియా విశ్వ విద్యాలయానికి శరీర దార్ఢ్య జట్టుకు వివేక వర్ధని సాయంకళాశాల (హైదరాబాద్)కు చెందిన శ్రీ ఏ శ్రీరాములు నాయకత్వం వహిస్తారు.

ఇతరసభ్యులు: ఫ్లయి వెయిట్: శంకరయ్య; బాంతమ్‌వెయిట్: పాత్రి పుడ్ బిగ్డు మరియు ఖాలీమ్; ఫెదర్ వెయిట్; ఆర్. మద్గోల్ ఫేర్ వెయిట్ గోపిరెడ్డి మరియు రఫీకల్ హసన్; మిడిల్ వెయిట్ దయాకర్ నాయుడు మరియు జయరాజ్; లైట్ హెవీ వెయిట్: ఎ. శ్రీరాములు మరియు ఎన్. నర్సింగరావు; మిడిల్ హెవీ వెయిట్: గురునాథ్ పిళ్ళై; హెవీ వెయిట్: రషీద్ అలీ.

శరీర దార్ఢ్య పోటీ: గజాన్‌ఫర్ అలీ (మీడియమ్ గ్రూప్), తహెర్ అలీ (టాల్ గ్రూప్):

ఉస్మానియాకు చెందిన శ్రీ పి. ఎస్. నాయుడు టీమ్ మేనేజరుగా, మరియు శ్రీ యమ్. ఏ. మజీద్ కోచ్‌గా ఉంటారు.

గోవా శాసనసభ ఎన్నికల ఫలితాలు

పాంజిమ్, డిసెం 11

30 స్థానాలుగల గోవా, డామన్, దయ్యూ శాసనసభకుజరిగిన ఎన్నికల్లోయునైటెడ్ గోవన్స్ పార్టీ 11 స్థానాలను మహారాష్ట్రవాదులు 14 స్థానాలను కాంగ్రెసు 1 స్థానాన్ని ఇండిపెండెంట్లు 3 స్థానాలను గెల్చారు. ఇంకా ఒకస్థానం ఫలితం వెల్లడి కావాల్సి ఉన్నాయి .....

1962-63 నోబుల్ శాంతి బహుమతులు

ఆస్లో, డిసెంబరు 11

డా॥ ఆల్ఫ్రెడ్ నోబుల్ వర్ధంతిని పురస్కరించుకొని ఆస్లో విశ్వవిద్యాలయము ఏర్పరచి కార్యక్రమములో 1962 మరియు 1963 నోబుల్ శాంతి బహుమతులు అమెరికన్, స్విస్ మరియు కెనడాజాతీయులకిబహూకరింపబడినవి.

1954లో కెమిస్ట్రీలో నోబుల్ బహుమతిని పొందిన అమెరికన్ ప్రొఫెసర్ లినస్ పాల్లుపాలింగుకు 1962 శాంతి బహుమతి 257219 క్రౌన్‌లు స్విస్ రెడ్ క్రాస్ సంస్థ చైరుమన్ లియోపాల్డు బొయిసరుకు కెనడారెడ్ క్రాస్ సంస్థలబోర్డు చైరుమన్ డా॥ జాన్ మెకాలేకు 1963 శాంతి బహుమతి 265వేల క్రౌన్‌లు సమానముగా వంచబడినవి.

జాతీయ రక్షణ పరిషత్తు

వైమానికదళ ప్రవేశ పరీక్షా ఫలితాలు

న్యూఢిల్లీ, డిసెం 11

జాతీయ రక్షణ పరిషత్తులో వైమానిక శిక్షణ 81 వ కోర్సులో అభ్యర్థులను చేర్చుకొనేందుకు యూనియను పబ్లికు సర్వీసు కమిషన్ గత మే నెలలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష వైమానికదళం తాలూకు అభ్యర్థుల నిర్ణాయక సంఘం నిర్వహించిన ఇంటర్వ్యూయొక్క ఫలితాల ఆధారంగా ఎంచుకున్న 170 మంది అభ్యర్థుల పేర్లను అర్హతా క్రమంలో యూనియను పబ్లికు సర్వీసుకమిషన్ నేడొక ప్రకటనలో వెల్లడించింది. వారిలో ఈ క్రిందివారు కూడా వున్నారు:- శ్రీ కె. యస్. రావు, శ్రీ యల్. యస్ రెడ్డి, శ్రీ పి. రంగారావు, శ్రీ బి. కె. రావురెడ్డి, శ్రీ యస్. యస్. కృష్ణమూర్తి. భర్తీ చేయవలసిన ఖాళీ స్థానాల సంఖ్య 47.

మున్సిపాల్టీల సమగ్ర బిల్లు సంయుక్త సలహా సంఘానికి నివేదన

హైదరాబాద్, డిసెంబరు 11

ఆంధ్రప్రదేశ్ శాసనసభవారు సమగ్ర మున్సిపాల్టీల బిల్లును 82 మంది సభ్యులుగల సలహా సంఘానికి నివేదించుతూ ప్రజాభిప్రాయానికి పంపాలన్న శ్రీ డి సీతారామయ్య (కమ్యూ) సవరణ నోటి ఓటుతో ఉభయ శాసన సభల సంయుక్త నేడు తీర్మానించారు. బిల్లును ప్రతులు, ఇతర అత్యవసర వస్తువులపై ఆక్ట్రాయి పన్ను విధించడం చాలా అనుచితమని వారు వాదించారు.

ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల్లో అమల్లోఉన్న మున్సిపల్ చట్టాల్ని క్రోడీకరించి ఎన్నికైన మున్సిపల్ కౌన్సిళ్ళకు ఎక్కువ అధికారాలు ఇవ్వడానికి ఈ సమగ్ర బిల్లు ఉద్దేశించబడింది.

సంయుక్త సలహా సంఘంలో శాసన సభ్యులు 24 మంది, శాసనమండలి సభ్యులు 8 మంది ఉన్నారు.

మున్సిపాల్టీలకు ఆక్ట్రాయి పన్ను విధించే అధికారం ఇవ్వడానికి ప్రతిపక్ష సభ్యులూ, కాంగ్రెసువారు కూడా సుముఖత చూపలేదు. ఆహార పదార్థాలు, ఇతర అత్యవసర వస్తువులపై ఆక్ట్రాయి పన్ను విధించడం చాలా అనుచితమని వారు వాదించారు.

నేషనల్ డెమోక్రాట్ల నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ మున్సిపల్ కౌన్సిళ్లను రద్దుచేయడం, అధ్యక్షుల్ని తొలగించడము మున్నగు అధికారాలు ప్రభుత్వానికి ఉంచుకోడం ప్రజాస్వామ్యవిరుద్ధమన్నారు. కౌన్సిల్ అధ్యక్షుని ఎన్నుకుంటుంది కాబట్టి అవిశ్వాస తీర్మానం ద్వారా కౌన్సిలే ఆతనిని తొలగించే అధికారము కలిగిఉండాలని ఆయన కోరారు. మున్సిపాల్టీ పరిపాలనా వ్యవహారాలన్నింటా అధ్యక్షునికి మున్సిపల్ కౌన్సిల్‌కు సంపూర్ణాధికారాలుండాలని ఆయన కోరారు.

శ్రీ ఎన్. వెంకట్రావు (కాం) మాట్లాడుతూ కౌన్సిల్‌కు అధ్యక్షునికి దత్తమైన అధికారాలు బాధ్యతలకు అనుగుణంగా లేవన్నారు. శ్రీ పి. రాజగోపాలనాయుడు -స్వతంత్ర- ఆర్థిక స్తోమతలేక మున్సిపాల్టీల్లో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుబడుతున్నాయన్నారు. మున్సిపాల్టీల ఆదాయంలో చాలాభాగం పరిపాలనకు, సిబ్బందికివ్యయమౌతున్నదని ఆయన పేర్కొన్నారు. శ్రీ డి. సీతారామయ్య -కమ్యూ- మాట్లాడుతూ కార్యనిర్వాహక సంఘాలు ఏర్పడితే కౌన్సిళ్ళ ప్రాధాన్యం ఉండదనీ కాగా ఆ సంఘాల ఏర్పాటుకూడదనీ వాదించారు.

మున్సిపాల్టీలకుఆర్థికస్తోమతుకల్పించడానికి అమ్మకం పన్నులో కొంతభాగం మున్సిపాల్టీలకివ్వాలనీ గ్రామస్వరాజ్యాలు కౌన్సిళ్ళ సభ్యులు కారాదన్న నిషేధంపనికిరాదనీ మరికొందరు సూచించారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సభ్యులసూచనలన్నీ సంయుక్త సలహా సంఘం దృష్టిలో పెట్టుకోగలదన్నారు. బిల్లును సంయుక్త సలహా సంఘానికి నివేదించాలన్న మంత్రి ప్రతిపాదన ఆమోదించబడింది.

పౌరహక్కుల బిల్లు: జాన్సన్ విజ్ఞప్తి

వాషింగ్‌టన్, డిసెం 11

దివంగతుడైన ప్రెసిడెంట్ కెనెడీ గత జూన్‌నెలలో ప్రతిపాదించిన పౌరహక్కుల బిల్లును తక్షణమే ఆమోదించాల్సిందిగా అమెరికా కాంగ్రెసుకు నూతన అధ్యక్షుడు లిండన్ జాన్సన్ కొత్తగా విజ్ఞప్తి చేశాడు.

ఇటువంటి గొప్ప ప్రధాన మయిన కార్యక్రమాన్ని మరో వందేళ్లు కాదు కదా, మరోపదరోజులయినా జాప్యం చేయడం తగదని లిండన్ జాన్సన్ అమెరికా కాంగ్రెసులోని డెమోక్రాటిక్ నాయకులకు చెప్పినట్లు ప్రతినిధుల సభ స్పీకర్ జాన్ మ్‌కార్మాక్ వెల్లడించాడు.

నీగ్రోల సముద్ధరణ ప్రకటనను అబ్రహాం లింకన్ విడుదలచేసి వంద సంవత్సరాలయింది.

పౌర హక్కులబిల్లు సభా నిబంధనల కమిటీకి సంపబడింది. అది దానివద్దనే పడిఉన్నది. అందువల్ల దాని పరిశీలన జరిగే అవకాశం లేకుండా పోయింది. కాగా ఆ కమిటీనుండి బిల్లును బైటకు తెచ్చి పరిశీలనకు పెట్టాలని యెక్కువ మంది కాంగ్రెసు సభ్యులు దరఖాస్తు మీద సంతకం చేయగలరని మ్‌కార్మాక్ అభిప్రాయం వెల్లడించాడు.

ఈ బిల్లుకు దక్షిణాదివారు వ్యతిరేకిస్తున్నారు-ఉత్తరాదిడెమోక్రాట్లు, కొందరురిపబ్లికన్‌లు వందమందికి పైగా నిన్న పిటిషన్ మీద సంతకాలు చేశారు. బిల్లును కమిటీనుండి సభకు పంపించడానికి 435 మంది కాంగ్రెసు సభ్యులలో సాధారణ మెజార్టీ లభిస్తే చాలు.

అమెరికా కాంగ్రెసు సమావేశాలు డిసెంబరు 21న క్రిస్టమస్ సందర్భంగా వాయిదాపడి తిరిగి జనవరి 6 లేదా 7వ తేదీన మొదలవుతాయి. ——....

ఒక కాశ్మీరీయుని మృతి

జమ్మూ, డిసెం 11

పాకిస్తాన్ దుండగుల కాల్పుల ఫలితంగా నేటి ఉదయం భావూర్ గ్రామంలో ఒకరు చనిపోయారు. ఈ గ్రామములో పాయుధ పాకిస్తానీలు ప్రవేశించి ఒక దుకాణాన్ని లూటీచేసి ఆజాద్ కాశ్మీరు ప్రాంతంలోకి పారిపోయారు.

వ్యవసాయ రంగంలో నిర్దిష్టంగా ప్రగతి

కాన్పిస్తున్నదని ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెం 11

వ్యవసాయ ఉత్పత్తి సాధనలో సత్వరపురోగతి సాధింపబడుతున్నదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో వివరించారు.

మూడవప్రణాళిక మధ్యాంతర ప్రగతిగూర్చి జరుగుతున్న చర్చలో జోక్యం కల్పించుకొని ప్రధాని నెహ్రూ, వ్యవసాయరంగ ఫలితాలు అంత నిర్దిష్టంగా కన్పించకపోయినా మన దేశము ఈ రంగములో గూడా బాగానే పురోగమించినదని భవిష్యత్తులో ఇంకా ముందడుగు వేయగలదని తెలిపారు

రైతులలో గూడా మానసికంగా మార్పువచ్చింది. సమాజాభివృద్ధి కార్యక్రమం పెక్కు అపజయాలతో కూడుకొని ఉన్నా గ్రామీణ ప్రాంతాలలో చాలావరకు విజయవంతమవుతున్నది అని వివరించారు ప్రధాని.

ప్రణాళికా ప్రగతిపై కొందరు చేస్తున్న విమర్శ తమకు ఆశ్చర్యాన్ని అసంతృప్తిని కల్గిస్తున్నదని మసానీ లాంటివారు ప్రణాళికా ధ్యేయాన్నే వ్యతిరేకిస్తున్నామని కొందరు సమగ్రముగా విచారింప లేకపోతున్నారని ప్రధాని అన్నారు. గడచిన పదేళ్ళలో ప్రణాళికాబద్ధంగా బాగానే అభివృద్ధిని సాధించామని మూడవ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాల్లో వ్యవసాయ పారిశ్రామిక ప్రగతి బాగానే పురోగమించిందని ఆయన చెప్పారు వీరు.

రాజ్య సభలో

దేశములో నీళ్ళు, పంచదార పరిస్థితి బాగానే ఉన్నదని వచ్చే సంవత్సరము ఈ రెండు సరుకులు ఇప్పటికన్నా ఎక్కువగా కొనుగోలుదార్లకు లభించగలవని కేంద్ర వ్యవసాయ ఆహారమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ రాజ్యసభలో తెలిపారు.

గడచిన సంవత్సరాలలో పొందిన అనుభవము దృష్ట్యా అవసర సమయాలలో నీళ్ళు, పంచదార నిల్వలు తగినంతగా ఏర్పరచుటకు నిర్దిష్టమైన చర్యలు తీసుకొనబడినవని శ్రీ స్వర్ణ సింగ్ వివరించారు.

వడ్లు నీళ్ళు సేకరణ వితరణం చేయబడుతుందని కరువుపోళ్ళ పట్టిష్టం చేయబడుతవని పంచదార ఉత్పత్తి గూడా ప్రోత్సాహకరముగానే ఉన్నదని మనకు కావలసిన 28 లక్షల టన్నులకన్నా ఉత్పత్తి తప్పకుండా పెరిగి తీరుతున్నదని వీరు పేర్కొన్నారు. పంచదార 30 లేక 31 లక్షల టన్నులయిన పరిస్థితి ఇంకా బాగువడుతుంది.

అస్సాం, తూర్పు పాక్ సరిహద్దులో పాక్ కాల్పులు

షిల్లాంగ్, డిసెం 11

పాక్ సాయుధ దళాలు అస్సాం, తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల్లోని లాతితిల్లా దుమాబారి ప్రాంతంపై నిరంతరంగా కాల్పులుజరుపుతూనేఉన్నాయి.

రాజధానిలో అంతర్ కళాశాల సాంస్కృతికోత్సవాలు

విద్యార్థి దశలోనే కళాభిమానంకల్గి ఉన్నందుకు ముఖ్యమంత్రి సంజీవరెడ్డి అభినందనలు

(గోలకొండ పత్రిక ప్రతినిధి) హైద్రాబాద్, డిసెంబరు 11

విద్యార్థులలో నిద్రాణమైఉన్న కళాచాతుర్యాన్ని వెలికితీసి ఒక నిర్దిష్ట స్వరూపాన్ని సంతరించి పెట్టాలన్న సదుద్దేశంతో సంస్థాపితమైన సెవన్ స్టార్ సిండికేట్ ఆధ్వర్యాన నేటి సాయంత్రము రాజధానిలో అత్యంత ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన అంతర్ కళాశాలల సాంస్కృతికోత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవంచేస్తూ నిర్వాహకులకు అభినందించారు.

విద్యార్థి దశలోనే కళలపై అభిమానము పెంపొందడము హర్షదాయకమనీ, కొందరట్టి కృషికి పూనుకున్నందుకు సంజీవరెడ్డి అభినందిస్తూ, సాంస్కృతి కోత్సవాల ఆవశ్యకత నిర్వివాదాంశమనీ దానిపై చర్చ అనవసరమనీ ప్రస్తావించారు.

ఆదిలో ఈ సెవన్‌స్టార్ సిండికేట్ అధ్యక్షుడు శ్రీ శాండిల్య స్వాగతము చెపుతూ, తమ సంస్థ క్రమాభివృద్ధిని తెలియజేశారు.

12 సంవత్సరాలుగా అత్యంత జయప్రదముగా నిర్వహింపబడిన ఆంధ్ర అభ్యుదయోత్సవాలు గత కొద్ది సంవత్సరాలుగా జరగడంలేదనీ, దానిని పునరుద్ధరించాలన్న అభిప్రాయంతో తమ సంస్థ పెద్దల సహకారాన్ని అర్థించి, కార్యరంగంలో దుమికినదని శ్రీ శాండిల్య పేర్కొన్నారు.

విద్యార్థులు ఏటేటా సాంస్కృతిక ఉత్సవాలు జయప్రదంగా జరుపుకోవడానికిగాను శాశ్వతప్రాతిపదికపై ఒక సంఘాన్ని ఏర్పాటుచేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఈ ప్రారంభోత్సవాలకు ఎక్సైజు మంత్రి శ్రీ అప్పారావు అధ్యక్షత వహించారు.

అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ ఉత్సవాల నిర్వహణకు శాశ్వత ప్రాతిపదికపై ఒక వ్యవస్థను ఏర్పాటుచేయడంలో నాట్యకళా పరిషత్తు ఏదైనా సహాయం చేయగలదో మంత్రి శ్రీ అప్పారావు ప్రయత్నించగలరని అన్నారు. లేదా విద్యార్థి సంఘాల రాజకీయాలు సానుకూలిస్తే అవి ఒక ప్రాంచిగా రూపొందే ప్రయత్నం చాలనీ అన్నారు.

ఉత్సవ అధ్యక్షులు శ్రీ యమ్.ఆర్. అప్పారావు మాట్లాడుతూ సంగీత నాటక అకాడమీ విద్యార్థులలోని కళాతృష్ణను బహిర్గతం చేయడానికి కృషిచేస్తున్నదని చెప్పారు. ఈ ఉత్స

(చివరి పేజీ చూడుడు)

అసెంబ్లీ - కౌన్సిల్ ప్రశ్నోత్తరాలు:

జంటనగరాల్లో పాలసరఫరా-గ్రామాల విద్యుదీకరణ-వివిధ భాషల పండితులకు శిక్షణ-అనర్హులైన ఉపాధ్యాయులు

హైద్రాబాదు, డిసెం 11

జంటనగరాలలో పాలసరఫరా డిమాండు రెండు లక్షల మీటర్ల మేరకు అంచనా వేయబడిందనీ, అయితే ప్రతిరోజూ 56 వేల లీటర్లు మాత్రమే సప్లయిచేయబడుతున్నదనీ వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడు రాష్ట్ర అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ రాజగోపాల నాయుడుకు స్వతంత్ర సమాధానం చెప్పారు.

1955-56 లో పబ్లిక్ వైద్య ఇన్స్‌పెక్టర్ల కోర్సులు విశాఖపట్నం మరియు రాజేంద్రనగర్‌లో ప్రారంభించబడినాయనీ, తగినంత మందికి ఇదివరకే శిక్షణ గరపబడినందున గత జులై 31 నుండి తాత్కాలికంగా మూసివేయబడినదనీ మరితి శ్రీ కె. నారాయణరెడ్డికి చెప్పారు.

ఇంతవరకు 903 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వబడగా వారిలో 759 మంది అభ్యర్థులు పశువైద్య ఇన్స్‌పెక్టర్లుగా నియమింపబడ్డారనీ ఆయన అన్నారు.

ప్రాజెక్టుల క్రింద భూముల కేటాయింపుపై నిషేధం

ప్రాజెక్టుల క్రింద మునిగిపోయే భూములకు సంబంధించిన వ్యవసాయదారులు మరో చోట ఆక్రమించుకునే భూములకు పట్టాలు జారీచేసే ప్రతిపాదనేదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రాంచంద్రారెడ్డి నేడు రాష్ట్ర శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ సి. డి. నాయుడుకు (స్వతంత్ర) సమాధానమిస్తూ వెల్లడించారు.

నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులక్రిందికి వచ్చేభూముల కేటాయింపుపై ఉన్న నిషేధం అటుంచి, అత్యవసర పరిస్థితి కారణంగా అట్టి కేటాయింపుపై కూడా సాధారణ నిషేధముందని మంత్రి తెలియజేశారు.

విద్యుత్తు కొరత ఉన్న కారణంగా మంజూరుపొందినట్టి అదనపు బావులకు సరఫరాచేయరాదన్న ఉత్తర్వులేవీ ప్రభుత్వం జారీచేయలేదని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు పేర్కొన్నదని నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, శ్రీ ఏ రాంచంద్రారెడ్డికి తెలియజేశారు.

విద్యుద్వుదక శక్తి పెంచడానికి చర్యలు

తృతీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడ్డ పథకాలు అటుంచి, ఉత్పాదక శక్తి పెంపుదలకుగాను ఈ క్రింది సత్వర తాత్కాలిక చర్యలు గైకొనబడినవి:

రెండువేల కిలోవాట్లు శక్తిగల సెంట్రల్ డీజిల్ స్టేషన్‌ను తిరుమలగిరిలో నెలకొల్పడం; 2500 మెగావాట్ల ఉత్పాదక శక్తిగల రెండు సెట్లను నెల్లూరునుండి హైద్రాబాద్‌కు తరలించడం; 10 మెగావాట్ల గ్యాసు టర్బయినులు రెండు ఎర్రగడ్డలో నెలకొల్పడం.

గ్రామాల విద్యుదీకరణకు తగు నిధులు

తృతీయ ప్రణాళికలో గ్రామీణ విద్యుదీకరణంకై కేటాయించిన 925 లక్షల రూపాయల మొత్తం ప్రస్తుత ప్రణాళికా తొలి రెండేళ్ళ కాలంలో ఖర్చు చేయబడినందున, ఈ ప్రణాళిక మిగతా మూడేళ్ళ కాలంలో గ్రామీణ విద్యుదీకరణకు తగు నిధులు సమకూర్చడం సాధ్యంకాదనీ మంత్రి, శ్రీ వీర భద్రా గౌడ్‌కు సమాధానమిచ్చారు. అయితే, సాధ్యమైనంత మేరకు దీని కోసం నిధులు కేటాయించబడుతున్నాయని తెల్పారు.

విద్యుచ్ఛక్తి వినియోగంపై కోత విధించి అనంతరం తెలంగాణాలో 1963 లో 78 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడిందనీ శ్రీ సుహ్రావ్ ఇస్మాయిల్‌కు (కాంగ్రెస్) మంత్రి తెలియజేశారు.

గైర్లేక్రాసింగ్‌లవద్ద వంతెన నిర్మాణాలు

తృతీయ ప్రణాళికా కాలంలో రైల్వే క్రాసింగ్‌లపైనా, క్రింద వంతెన నిర్మాణాల పనులు చేపట్టడంపై నిర్దిష్టమైన ప్రాధాన్యమేమీ నిర్ణీత కాలేదనీ కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ శ్రీ గోవిందరావుకు తెలియజేశారు.

తెలంగాణా మరియు ఆంధ్ర ప్రాంతాలలో జైళ్ళ వార్డర్లు, జీతాలలో భేదముందనీ, ఈ అసమానతను తొలగించే విషయాన్ని ద్విసభ్య సంఘం పరిశీలిస్తున్నదని న్యాయ సమాచార శాఖా మంత్రి శ్రీ వి. వి. నరసింహారావు, శ్రీ కె. సత్యనారాయణకు తెలియజేశారు.

చౌక ధరల దుకాణాలకు బియ్యం కొనుగోలు

రాష్ట్రంలోని పెక్కు జిల్లాలోని చౌక ధరల దుకాణాలకు సరఫరాచేసే నిమిత్తం 1962-63 వ సంవత్సరంలో కేంద్రప్రభుత్వంనుండి 22,655 టన్నుల బియ్యం, 38,788 టన్నుల గోధుమలు ప్రభుత్వం కొనుగోలు చేసిందనీ శ్రీ ఏ బలరామిరెడ్డి శ్రీ జాలకిష్టయ్య (కాంగ్రెసు) చెప్పారు.

మహారాష్ట్రకు 8 వేల టన్నుల బియ్యం ఎగుమతి

ఈ సంవత్సరంలో వ్యాపారఖాతా క్రింద మహారాష్ట్రకు ఎగుమతికి చేయడానికి 8 వేల టన్నుల బి.టి. బియ్యం కేటాయించినట్టు మంత్రి శ్రీ సి. డి. నాయుడు (స్వతంత్ర)కు తెలియజేశారు. 6747 టన్నులకు పెర్మిట్లు జారీచేయబడ్డాయి.

రాష్ట్రంలో మొత్తం 258 చౌక ధరల దుకాణాలున్నాయనీ, అనంతపూర్ జిల్లా 100 చిత్తూరు జిల్లాలో 102, మరియు హైద్రాబాద్ సికింద్రాబాద్ నగరాలలో 46 మంత్రితెలిపారు

వివిధ భాషల పండితుల శిక్షణకు విపుల ఏర్పాట్లు

వివిధ భాషలకు చెందిన పండితులకు శిక్షణ ఇచ్చే నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఏడు శిక్షణ పాఠశాలలు ఉన్నాయని విద్యా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎస్. రామకృష్ణయ్యకు చెప్పారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతీయ భాషలలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేయబడుతాయనీ మంత్రి హామీ ఇచ్చారు.

చిరకాలంనుండి పాఠశాలలలో శిక్షణ పొందిన పండితుల తీవ్ర కొరత ఉన్నట్టు ప్రభుత్వానికి తెలుసునని విద్యా మంత్రి వారు ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

శిక్షణ పొందిన పండితులు తగినంత మంది లభ్యం కావడానికి ఈ క్రింది ఏర్పాట్లను మంత్రి పేర్కొన్నారు:

రు. 80-150 స్కేలులో ఉన్నట్టి అంతకు తక్కువ స్కేల్‌లో ఉన్నట్టి ఉపాధ్యాయుల విషయంలో 58 ఏళ్ళ తర్వాత పొడిగించడానికి అనుమతి మంజూరైనదనీ ఒకటవ గ్రేడ్ తెలుగు

(చివరి పేజీ చూడుడు)

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైద్రాబాద్

1964 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

ప్రకటన

ఎగ్జిబిషన్ కార్యాలయంలో 40 రోజుల ప్రదర్శనంలోనికి శాకాహార నూంపాహార హోటళ్లు, తలన్‌ఘర్స్, ఐస్‌క్రీం, కూల్ డ్రింక్ శాలలు పాన్‌పాపులు, బేకరీలు, మిఠాయి దుకాణము సుగర్ కే. డి. చెరకు రసం మరియు పండ్ల రసపు శాలలకోసం ప్రదేశములకై దరఖాస్తు పంపుటకు ఆఖరి తేది 14-12-1963 సా॥ 5-0 గం.

వ. సం.	ప్రదేశం	డిపాజిట్	వేలం తేది	సమయం
		రు.		
1.	నాన్ వెజిటేరియన్ హోటల్	1500	ప్రతిది 15-12-63	సా॥4-30గం.
2.	మిఠాయి దుకాణములు	500	,, 16-12-63	,,
3.	శాకాహార హోటళ్లు	1500	,, ,,	,,
4.	ఐస్‌క్రీం, కూల్ డ్రింక్ పాపులు	200	,, ,,	,,
5.	తలన్‌ఘర్లు నెం. 1 & 2	1000	,, 17-12-63	,,
6.	ఇతర తలన్‌ఘర్స్	150	,, ,,	,,
7.	పాన్‌పాపులు	50	,, 18-12-63	,,
8.	సుగర్ క్యాండీ	200	,, 19-12-63	,,
9.	చెరకు రసం			
	ఎ) విద్యుత్‌తో తీయబడునది	300	,, 19-12-63	,,
	బి) చేతితో తీయబడునది	50	,, ,,	,,
10.	పండ్లరసశాలలు	100	,, ,,	,,
11.	బేకరీలు	150	,, ,,	,,

1) కోరబడిన డిపాజిట్ పైకమును కనీసం వేలం ప్రారంభమునకు 2 గంటల ముందు ఎగ్జిబిషన్ కార్యాలయంలో చెల్లించవలెను.

2) వెలుపాడిన పాటదార్లందరు వేలం ప్రదేశమున ఖర్చుపైకం చెల్లించవలెను. లేనియెడల ప్రదేశములు తిరిగి వేలం చేయబడును. ఎగ్జిబిషన్ సొంతైటిదే నిర్వహించబడే తిరిగి వేలంలో వచ్చే నష్టమునకు వారే బాధ్యులగుదురు.

వివరములను ఎగ్జిబిషన్ కార్యాలయం నుండి పొందవచ్చును.

గౌరవ కార్యదర్శి

(EX 64-9/4)

నేడే ఆఖరి రోజు!
37 వ..... వారం. .....!
రీగల్
6, మరియు 9.45
లలిత కళాకృతి పిక్చర్స్ వారి:
లవకుశ
రాహత్-నిజామాబాద్
—విజయ విడుదల.

6 వ సంయుక్త వారం
ఆర్. ఆర్. ప్రొడక్షన్స్ వారి
మంచీ-చెడూ

ప్రభాత్- హైదరాబాద్
మనోహర్- సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30.
—విజయ విడుదల.

11 వ వారం
ప్రెసిడెంట్ కెన్నడీ ఖననక్రియల న్యూస్‌రీల్ చూపబడును.
ఫిల్మ్స్ అండ్ టెలివిషన్ (62)
ఉస్తాదోంకే ఉస్తాద్
ప్యాలెస్-హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
రీగల్ నాజ్
బోరంగాబాద్ పర్భణి
—మ్యూజికల్ సినిమా విడుదల.

నేటి రాత్రి
రాజనందిని
క్రొత్త ప్రింటు (తెలుగు)
డా॥ అంజలీదేవి, ఎన్.టి.రామారావు, ఆర్. నాగేశ్వరావు, రేలంగి.
రాజేశ్వర్
సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-0, 9-30.

12 వ సంయుక్త వారం
విఠల్ ప్రొడక్షన్స్:
గురువును మించిన శిష్యుడు
నిర్మాత దర్శకుడు:
బి. విఠలాచార్య,
రేపటి నుండి:
సెలెక్టు రీగల్
బోలారం ఖైరతాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
ప్రభాత్-నిజామాబాద్
—పూర్ణా విడుదల.

6వ వారం!
సాధనవారి
తోబుట్టువులు
సావిత్రి, జమున, జగ్గయ్య, కాంతారావు.
సాగర్ హైదరాబాద్ ప్లాజా డైమండ్ పికెట్
ఆటలు: 2-00, 6-00, 9-30

శోభకృత్ నామ సం॥ మార్గశీర్షబ॥ ద్వాదశి రా॥11-56 స్వాతి రా॥10-36 తె॥ వ 4-55 గంటి
శాలివాహన శకము: 21-9-1885)
12-12-1968 గురు వారము

" భూతంబులదర్శింగమి
భూతాస్పర్శనము
భూతములయెడ సంభా
షాతరలత నొందమిసూ
రేతెరువు విమోక్షసుఖ
గతిస్థిత వడయన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
12 డిసెంబరు 1968
గురు వారము

కపట నాటకం

—:o:—

ఉత్తర సరిహద్దులలో తాత్కాలికంగా యుద్ధవిరమణ జరిగినప్పటికిని ప్రచ్ఛన్న యుద్ధము వలె కమ్యూనిస్టుచైనా మన దేశానికి వ్యతిరేకముగా దౌత్య స్థాయిలో తీవ్రమైన యుద్ధాన్ని విడువకుండా కొనసాగించుచునే యున్నది. మన దేశానికి వ్యతిరేకముగా ఉపయోగించబడుచున్న కమ్యూనిస్టుచైనా ప్రచార యంత్రాంగాలు నిర్విరామంగా పనిచేయుచున్నవి. ప్రచార యంత్రాంగానికి తోడుతోడుగా కమ్యూనిస్టుచైనా పాలకులు గూడ పనిగట్టుకొని భారతదేశము మీద దండెత్తి పోయడానికి పర్యటనలు జరుపుచున్నారు. కొన్ని నెలల క్రిందట కమ్యూనిస్టుచైనా అధ్యక్షుడు లీ షావ్ చీ ఇండొనీషియా తదితర ఆగ్నేయాసియా దేశాలలో పర్యటించి భారతదేశానికి వ్యతిరేకముగా దుష్ప్రచారం జరిపిన సంగతిని యింకా మనం మరచిపోలేదు. తిరిగి అప్పుడే కమ్యూనిస్టు చైనా నుండి మరొకదండు ఆఫ్రికన్ రాజ్యాల మీద పడనున్నది; యీ దండులో ముఖ్యులు కమ్యూనిస్టుచైనా ప్రధాని చౌఎన్‌లై. విదేశాంగ మంత్రి చెన్ యీ. మిడుతల దండుకంటె గూడ ప్రమాదకరమైనది యీ చైనా కమ్యూనిస్టుల దండు; అమాయక ఆఫ్రికన్ ప్రజల మనసులను, మస్తిష్కాలను మలినముచేయడానికి విషపూరితము చేయడానికి చౌఎన్‌లై, చెన్ యీలు పగటి దొంగలవలె బయలుదేరినారని చెప్పవచ్చును.

చైనా కమ్యూనిస్టు కార్మిక నియంతలకు ప్రక్కతాళము వేయడానికి వంతగా పాకిస్తాన్ సైనిక నియంత ఫీల్డుమార్షల్ అయూబ్‌ఖాన్ తయారైనాడు. ఒకరు చెప్పినది మరొకరు చెప్పకుండా కమ్యూనిస్టుచైనా, పాకిస్తాన్ పాలకులు మన దేశానికి వ్యతిరేకముగా ప్రచారము కావించుచున్నారు. మనదేశము రోజురోజుకు పాశ్చాత్యరాజ్యాల వైపు మొగ్గు చూపుతున్నదని ఒక వాదన; యీ విషయాన్ని పాకిస్తాన్ చెప్పదు. ఎందుకంటే పాకిస్తాన్ నేటికి గూడ పాశ్చాత్య రాజ్యాలు కమ్యూనిజం నిరోధానికి ప్రత్యేకించి కమ్యూనిస్టుచైనా పలుకుబడిని అరికట్టడానికి ఉద్దేశించిన సైనిక కూటములలో సభ్యము కలిగి ఉన్నది. అందుచేత భారతదేశము పాశ్చాత్య రాజ్యాలవైపు మొగ్గు చూపుతున్నదన్న "అస్త్రాన్ని" కమ్యూనిస్టుచైనా పాలకులు ఉపయోగించుచున్నారు. మరియిటువంటి వాదనలు చేయుచున్న యీ చైనాకమ్యూనిస్టులకు, పాకిస్తాన్‌కు పొత్తు యేవిధముగా కుదిరినదో మనకు అర్థము కాదు. ఇక పాకిస్తాన్ ప్రచారము తీరు వేరు; భారత దేశము తన చుట్టుప్రక్కలఉన్న చిన్న చిన్న దేశాలను సామ్రాజ్య దాహముతో మింగివేయగలదని పాకిస్తాన్ పాలకులు ప్రచారము చేయుచున్నారు. మొత్తానికి చైనా, పాకిస్తాన్‌లు మన దేశానికి వ్యతిరేకముగా జరుపుచున్న ప్రచారాన్ని పరిశీలించినచో యీ రెండు దేశాలమధ్య సామ్యము యేమీలేదని తెలియగలదు. కాని నీతికి, నిజాయితీకి, మానవత్వానికి అన్నింటికి తిలోదకాలనిచ్చిన చైనాకమ్యూనిస్టులకు, పాకిస్తాన్ పాలకులకు సిద్ధాంతాలతో పని లేదు; మన దేశానికి వ్యతిరేకముగా వారు యేగడ్డినైనా కరువగలరు. అందుచేతనే రెండుదేశాలు కలిసి భారతదేశ ప్రతిష్ఠను భంగము కలిగించడానికి కపటనాటకాన్ని ఆడుచున్నవి.

సంయుక్త అరబ్ రిపబ్లిక్ రాజధాని కైరోకు వెళ్ళినా, సుడాన్ రాజధాని కార్టూమ్‌కు పోయినా, ఆఫ్రికా ఆసియాలోని యేదేశంలో పర్యటించినా యీ చైనా పగటివేషాల వాళ్లు వినిపించే పాట ఒక్కటే; భారతదేశపు కీర్తికి కళంకముకలిగించడమే ఆ పాట సారాంశము. చైనా, పాకిస్తాన్‌లు మరొకటి గూడ పన్నుచున్నవి; సంయుక్త అరబ్ రిపబ్లిక్, సిలోన్ దేశాలు తలపెట్టుచున్న ఆలీన రాజ్యాల సమావేశముజరిగినచో అందులో తమకు ప్రవేశము ఉండదు. అందుచేత బాండుంగ్ సమావేశము వంటిది మరొకటి జరుగవలెనని, అట్టి సమావేశములో తమ వెకిలిచేష్టలను ప్రదర్శించ వచ్చునని, గంద్రగోళమును సృష్టించవచ్చునని కమ్యూనిస్టుచైనా, పాకిస్తాన్‌లు ఉబలాటపడుచున్నవి. కమ్యూనిస్టు చైనా, పాకిస్తాన్‌లు జరుపుచున్న యీ దుష్ట ప్రయత్నాలను ప్రతిఘటించవలసిన బాధ్యత అరబ్ రిపబ్లిక్, సిలోన్ తదితర ఆసియా, ఆఫ్రికా దేశాలది. చైనా, పాకిస్తాన్‌ల ప్రచారానికి ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు మోసపోకుండా మన దేశం యెదురు ప్రచారాన్ని కొనసాగించవలసి యుండును. అమెరికా, రష్యాలు గూడ కమ్యూనిస్టుచైనా, పాకిస్తాన్‌లు జరుపుచున్న కపట నాటకాన్ని ఒకకంట కనిపెట్టవలసియున్నది.

....

నాగాలాండ్ శాసన సభకు ఎన్నికలు

ఈ నెల 16వ తేదీలోగా నామినేషన్ల దాఖలు

న్యూఢిల్లీ, డిసెం 11

నాగాలాండ్ రాష్ట్రానికి ఓం ప్రథమంగా శాసనసభ ఏర్పాటు చేసేందుకుగాను సాధారణ ఎన్నికలు జరుగనున్నాయి.

ఎన్నికలకు నిలబడే అభ్యర్థులు 1968 డిసెంబరు 16వ తేదీలోగా నామినేషన్‌లు దాఖలుచేసుకోవాలి. 1964, జనవరి 10 నుంచి 22వ తేదీ వరకు వివిధ తేదీలలో పోలింగ్ జరుగుతుంది 1964 జనవరి మాసాంతంలోగా ఎన్నికలు పూర్తి కాగలవని అశిస్తున్నారు.

పార్టీ అభ్యర్థులకు ఎన్నికలచిహ్నాలు ప్రత్యేకంగా కేటాయించే దుకుగాను ఈ నూతన రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీలనుగానీ ఎన్నికల సంఘం గుర్తించలేదు ఈ ఎన్నికలకు నిలబడే అభ్యర్థుల కోసం ఎన్నికల సంఘం ఆరు చిహ్నాలను నిర్దేశించడం జరిగింది. ఈ విషయాలు ఎన్నికల సంఘము నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడి చేసింది.

నెల్లూరు బియ్యం నిబంధనపై మద్రాసుముఖ్యమంత్రి విమర్శ

మద్రాస్, డిసెంబరు 11

నెల్లూరు బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ నుండి బైటకు పంపరాదని నిబంధించడం దక్షిణాదిరాష్ట్రాలమధ్య కుదుర్చుకోబడిన జోనల్ ఒప్పందాన్ని ఉల్లంఘించడమే అవుతుందని మద్రాసు ముఖ్య మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నిన్న విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

ప్రతిరాష్ట్రానికీ ఒక ప్రత్యేక జోన్ ఏర్పాటు చేసుకోడం జరిగి ఆ రాష్ట్రం దాటి ఆహార ధాన్యాలు పంపరాదని నిబంధిస్తే ఇబ్బందికర పరిస్థితు లేర్పడుతాయంటూ శ్రీభక్తవత్సలంపంజాబ్ రాష్ట్రం ఆహార ధాన్యాలకు రాష్ట్రం వెలుపలికి పంపించరాదనుకొంటే చాలా దక్షిణాది రాష్ట్రాలు దెబ్బ తినగలవని ఉదాహరించారు.

అసలు ఈ నెల్లూరు బియ్యం నిబంధన పరిస్థితుల్లో యెందుకు అమలు పరిచారో తనకు పూర్తిగా తెలియదని కూడా ఆయన అన్నారు.

—....

నిరుద్యోగులైన స్వర్ణకారులకు ఆర్థిక సహాయం

ముఖ్యమంత్రి ప్రభృతులకు విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెం 11

స్వర్ణ కార్మిక సంఘ ప్రతినిధివర్గం రాష్ట్రశాసనసభ అధ్యక్షుడు శ్రీబి.వి. సుబ్బారెడ్డికి ఒక విజ్ఞాపనను సమర్పించారు. బంగారంకంట్రోలు నిబంధనల వల్ల నిరుద్యోగులైన స్వర్ణకారుల ఇక్కట్లు పేర్కొనబడిన విజ్ఞాపన పత్రాన్ని సమర్పించడానికి వెళ్ళిన ప్రతినిధివర్గంలో ఈ సంఘ అధ్యక్షులు శ్రీ గోవిందాచారి, కార్యదర్శి శ్రీ రామయ్యతోపాటు శాసనసభ్యులు శ్రీ యం. యం. హాషిమ్, శ్రీ టి, అంజయ్య, శ్రీటి. రామగోపాల్ రెడ్డి కూడ ఉన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పరిశ్రమల మంత్రి శ్రీ యం.యన్. లక్ష్మీనరసయ్యకు కూడా ఈవిజ్ఞాపనపత్రప్రతులుసమర్పించబడినవి

బంగారం కంట్రోలు నిబంధన అమలులోకి వచ్చి సుమారు 11 మాసాలు అయినప్పటికీ నిరుద్యోగులైన స్వర్ణకారుల పరిస్థితి మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ఏ చర్యా తైసుకోనకపోవడం శోచనీయమని, హైదరాబాదు జిల్లాలో సుమారు 4 వేలమంది స్వర్ణకారులు ఉన్నారనీ, వీరిలో వెయ్యిమంది రోజు కూలిపై పనిచేసుకొనేవారు ఉండిరనీ వారంతా ఇప్పుడు నిరుద్యోగంతో నానా అవస్థలకు గురిఅవుతున్నారని ఈ విజ్ఞాపనపత్రంలో పేర్కొనబడింది.

పత్రికలలో ప్రకటనలు చేయడం తప్ప ప్రభుత్వం తమకు ఏ విధమైన సహాయం చేయలేదని తెలియజేస్తూ, తమ పరిస్థితి మెరుగుపరిచేందుకు వెంటనే ఒక్కొక్క స్వర్ణకారుడికి రెండువేల రూపాయలు అప్పుగా మంజూరుచేయాలని వారు కోరారు.

ఈ ధనంతో ఎవరి ఇష్టం వచ్చిన వృత్తినివారు చేపట్టి పొట్టపోసుకొనే అవకాశం ఉంటుందనీ, సహకార సంఘాలవంటివి ఏర్పాటుచేస్తే అవాంఛనీయశక్తులు కొన్ని వాటివలనఅక్రమలాభాలనుపొంది స్వర్ణకారుల పరిస్థితిని మరింత నిరాశాజనకం చేయగలవని వారు వాదించారు.

హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో రెండు పారిశ్రామిక శిక్షణ కేంద్రాలను స్థాపించి స్వర్ణకారులకు ఏదైనావృత్తి శిక్షణ ఇవ్వాలనీ శిక్షణ కాలంలో తలకొక వంద రూపాయలు జీవన భృతికి మంజూరు చేయాలని వారు తమవిజ్ఞాపనలో పేర్కొన్నారు.

—....

క్రిందటేడు ఆర్. టి.సి. ఆదాయం రు.63లక్షలు

భూమిశిస్తు వసూళ్ల ధనం రు. 7 కోట్లు ఉన్నటు

అసెంబ్లీలో వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 11

1962 - 63 లో రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ మొత్తం ఆదాయము రు. 79042441 అనీ నికరాదాయం రు. 6292248 అనీ 787 ప్రమాదాలు సంభవించాయనీ ఈవేళ శాసన సభలో రవాణా మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తికి బదులు సమాచారమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు జవాబిస్తూ వెల్లడించారు.

కంటాక్టు కార్మికుల పరిస్థితులను అభివృద్ధి పరచడానికై ప్రభుత్వం ఒక కమిటీని వేసినట్లు మరో ప్రశ్నకుజవాబిస్తూ ఆయన వెల్లడించారు.

భూమి శిస్తు వసూళ్ళు

రాష్ట్రంలో 1962 - 63 లో భూమి శిస్తు వసూళ్ల కింద రు. 169294843 లు చేకూరాయనీ అందులో రు. 27438 95 లు బకాయి ధనమనీ ఒక ప్రశ్నకు జవాబుగా రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

సగరంలో చవుకధరల దుకాణాల సంఖ్య తగ్గింపు

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు

హైదరాబాదు, డిసెం 11

హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోపలఉన్న చవుక ధరల దుకాణాల సంఖ్యను తగ్గించాల్సిందిగా ప్రభుత్వం కార్పొరేషన్‌కు ఆదేశం పంపినట్లు ఈవేళ రాష్ట్ర శాసనసభలో శ్రీ కె. సీతయ్యగుప్త, శ్రీ బి. రాందేవ్ (కాం)లు అడిగిన ఒక స్వల్పవ్యవధి ప్రశ్నకు జవాబిస్తూ వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి వెల్లడించారు.

రాష్ట్రంలోని చవుక ధరల దుకాణాలకు బియ్యం సప్లయి చేయడానికి కేంద్రం మునుపటి కేటాయింపు తగ్గించదలిచినందున రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. ఈ ఆదేశం ప్రకారం నగరంలో చవుక ధరల దుకాణాలు 82 నుండి 41 కి తగ్గించబడ్డాయని ఆయన అన్నారు.

తగ్గించిన వాటిని తిరిగి పొరంభించే అవకాశం ఉందా అని శ్రీ రాందేవ్ ప్రశ్నించగా అలాంటి అవకాశం లేదని శ్రీ బలరామిరెడ్డి తెలియజేశారు.

మహారాష్ట్రకు బియ్యంఎగుమతి

మహారాష్ట్రకు 1963-64 వ్యాపారపు పద్దుకింద 8 వేల టన్నుల జీటి బియ్యాన్ని ఎగుమతి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కోటా కేటాయించినట్లు కూడా మరో ప్రశ్నకు శ్రీ బలరామిరెడ్డి తెలియజేశారు. 6747 టన్నుల బియ్యం మహారాష్ట్రకు ఎగుమతి చేయడానికి ఇదివరకే అనుమతి ప్రత్యేకంగా ఇవ్వబడినట్లాయన చెప్పారు.

—....

ఫిబ్రవరిలో చౌ పాకిస్తాన్ పర్యటన

కరాచీ, డిసెం 11

చైనా ప్రధాని చౌ ఎన్ లై, ఉప ప్రధాని మార్షల్ చెన్‌యీలు పాకిస్తాన్ పర్యటనకు ఫిబ్రవరిలో రానున్నట్లు ఇక్కడ అధికారికంగా ప్రకటించబడింది.

ఆఫ్రికా రాజ్యాల పర్యటనను పూర్తిచేసుకొని స్వదేశానికితిరిగిపోతూ వీరు పాకిస్తాన్‌లో వారం దినాలు స్నేహ పర్యటన కావిస్తారట. పాకిస్తాన్ ప్రభుత్వం వారినాహ్వానించినట్లు కూడా కరాచీ ప్రకటనలో ఉంది.

సహకార సంఘాల బిల్లుకు శాసన మండలి ఆమోదం

హైదరాబాదు, డిసెం 11

దిగువసభ ఆమోదంపొందిన ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల బిల్లును రాష్ట్రశాసన మండలి నేడు ఆమోదించింది.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ప్రస్తుతం అమలులోనున్న సహకార సంఘాల చట్టాన్ని సమన్వయించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడినది. వచ్చిన 68సవరణలలో అనేకం వీగిపోగా మిగతా ఉపసంహరించుకొనబడినవి. ఒక సహకార సంఘమే రెండుమూడు సంఘాలు విడివడి ఆదాయవ్యయాలను దేనికో దానికి మార్చే అవకాశం కల్పించే క్లాజుకు 12సవరణలు సూచించబడినవి. ఈ సవరణలన్నీ కూడా సంఘం విడివడడానికి ఆదాయ వ్యయాల మార్పిడికి ముందుగా రిజిస్ట్రారు అనుమతి పొందవలయుననే షరతులేకుండా చేయడానికే ఉద్దేశించబడినవి.

సహకార వ్యవసాయ షేత్రాలు లాభాలలో 25శాతం "రిజర్వుఫండ్"కు జమచేయటంలో మినహాయింపుఉండాలనే సవరణ కూడ వీగిపోయింది "రిజర్వు ఫండ్"కు విరాళ మివ్వటమనేది అనేక షరతులు పూర్తి అయిన తరువాతి సంగతి, ఆ షరతులలో ఒకటి సంఘానికి నిర్దేశించబడిన లాభం రావటం,అలాంటప్పుడు మినహాయింపు సమస్య అనవసరమని మంత్రి బద్దా నందరెడ్డి పేర్కొన్నారు.

గోవాలో కాంగ్రెసుకు కనిష్ఠ విజయం

మొదటిరోజు వెల్లడైన 16 ఫలితాల్లో ఒక్క స్థానానికే కాంగ్రెసు అభ్యర్థి గెల్పు

పాంజిమ్, డిసెం 11

గోవా ఎన్నికల్లో ఫలితాలనుబట్టి కాంగ్రెసు పార్టీకి ప్రభుత్వం స్థాపించే అవకాశం ఏ మాత్రం లేకుండాపోయింది.

గోవా, డయ్యూ, డామన్ 30 నియోజకవర్గాల శాసనసభకు చెందిన 16 నియోజకవర్గాల నుండి వెలువడిన ఫలితాలనుబట్టి బుధవారం ఉదయం వరకు వివిధపార్టీల బలాబలాలు దిగువ విధంగా ఉన్నాయి.

యునైటెడ్ గోవన్స్-10, మహారాష్ట్రవాడిగోమంతక్ 4, కాంగ్రెస్ 1. ఇండిపెండెంట్ 1, ఫ్రంట్ పాపులర్ ఒకస్థానమూ గెలువలేదు.

గోవాలో 28 నియోజకవర్గాలు డయ్యూ, డామన్‌లలో ఒక్కొక్క నియోజకవర్గం ఉన్నవి నిన్నటి వరకు డయ్యూ, డామన్‌ల ఫలితాలు తెలిసినవి. డామన్ నుండి కాంగ్రెసు అభ్యర్థి గెలుపొందాడు. ఇంతవరకు ఫలితాలు ప్రకటించిన 16 నియోజకవర్గాలలో కాంగ్రెసు గెలుచుకున్నది ఈ ఒక్క స్థానమే.

అఖిలభారత పార్టీయైన కాంగ్రెస్ సంస్థకు, గోవాకు చెందిన 14 నియోజకవర్గాలలో తమఅభ్యర్థులెవరూ గెలువకపోగా ఆరుగురి డిపాజిట్లు దక్కకుండాపోవటం వలన కొంచెం ఇరకాటంలో పడ్డది. ఇంతేకాక మరి రెండు నియోజకవర్గాలలో అతికష్టముమీద కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్ దక్కించుకొనగలిగారు.

12 నియోజకవర్గాలనుండి మొత్తం 59 అభ్యర్థులు పోటీచేయగా 32 మందికి డిపాజిట్లు గల్లంతవటం విశేషం.

—....—

శ్రీ నెహ్రూ లోకసభలో పొరబాట్లు ప్రకటించినట్లు డా॥ లోహియా ఆరోపణ

సభలో చర్చించాలని పట్టుదలపై గంద్రగోళం

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

చైనా నాయకులు కెయిరోకు, కెన్యాకు వెళ్ళడానికి ఇండియామీదుగా విమానంలో ప్రయాణంచేసేందుకుఅనుమతించినట్లులేకుంటే వారు చాలాచుట్టు తిరిగి ప్రయాణం చేయవలసి వస్తుందన్నట్లు సరికాని సమాచారాన్ని డిసెంబరు 4 న లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పినారని ఆరోపిస్తూ డా॥ రామమనోహర్‌లోహియా నేడువిమర్శించారు.

సభాపతి అధికారాలలో 115 వ నిబంధననుసరించి ఈసమస్యను సభలో చర్చించడానికి ప్రతిపాదించినందువలన నిందిగా డా॥ లోహియా కోరారు. అప్పుడు సభకు అధ్యక్షత వహించిఉన్న డిప్యూటీస్పీకరు శ్రీ కృష్ణమూర్తి రావు ఈ పొరబాటు సూచిస్తూ డా॥ లోహియా ప్రవాసినలేఖ విదేశాంగ మంత్రిత్వశాఖకు పంపబడిందనీ అక్కడి నుండి అవాబు వచ్చినతర్వాత తగు చర్య తీసుకోగలననీ అన్నారు.

వెంటనే డా॥ లోహియా, శ్రీ రాంసేవకయాదవ్‌లు తక్షణమే ఈ సమస్యను చర్చకు తీసుకోవాలని పట్టుబట్టారు. మరికొందరు ప్రతిపక్ష సభ్యులుకూడా ఈ అభ్యర్థనను బలపరిచారు శ్రీ కృష్ణమూర్తిరావు సభ్యులు క్రమశిక్షణ పాటించాలని కోరారు. డా॥ లోహియా "మీరావిధంగా అనుమతి నిరాకరించరాదు, నిబంధనలను అనుసరించాలి" అని ఆక్షేపించారు.

ఈ సందర్భంలో కొంత గందరగోళము జరిగింది. అవరోధాలమధ్య తన ఆక్షేపణను కొనసాగిస్తూ డా॥ లోహియా నిజానికి ఇండియామీదుగావెళ్ళితే కెయిరో చేరడం ఆలస్యమౌతుందన్నారు. అయినా ఇండియామీదుగా ప్రయాణం చేయడానికి చైనా అనుమతి కోరిందంటే ఇండియాను మరోసారి చిన్న చేయడానికేనని డాక్టరు లోహియా వ్యాఖ్యానించారు. శ్రీ మరికొందరు శ్రీ యాదవ్‌లు మరికొందరు పాయింటాఫ్ ఆర్డర్లు తెచ్చారుగాని డిప్యూటీస్పీకరు వాటిని తోసిపుచ్చారు.

లోకసభలో గందరగోళం, చప్పట్లు చెలరేగాయి. డా॥ లోహియా తన స్వరంపెంచి గట్టిగా మాట్లాడుతూ "విదేశాంగమంత్రి మూడుసార్లు సరికాని ప్రకటనలుచేశారు ఆయన ఇప్పుడిక్కడే ఉన్నారు- ఎందుకు జవాబివ్వరాదు?" అన్నారు. డిప్యూటీ స్పీకర్ సభ్యులను కూర్చోమని ఆదేశించారు. అప్పుడు శ్రీ రామేశ్వరానంద్ (వ్య) లేచి అధ్యక్షులు సభ్యులుచెప్పే అంశాలను గమనించాలనీ కేవలం అధికారపక్షం వైపు మొగ్గు చూపరాదనీ అన్నారు

డా॥ లోహియా ఈ సమస్య నేటి సాయంత్రం లోగా చర్చకు తీసుకోవాలనీ రాత్రికి తాను ఊరికి పోతున్నాననీ చెప్పారు. శ్రీ కృష్ణమూర్తి రావు ప్రయత్నిస్తానన్నారు.

కెనెడీ విమానాశ్రయం

"ఐడిల్‌విల్డు" పేరు మార్చుతూ

న్యూయార్క్- మున్సిపాల్టీ తీర్మానం

న్యూయార్కు, డిసెం 11

ఐడిల్‌విల్డు అంతర్జాతీయ విమానాశ్రయం పేరును జాన్ కెనెడీ అంతర్జాతీయ విమానాశ్రయంగా మార్చడానికి అధికారిస్తూ న్యూయార్కు పౌరపాలకమండలి ఏకగ్రీవముగా తీర్మానించింది. ఈ మార్పు అధికారికంగా అమల్లోకి రావాలంటే మేయర్ రాబర్టు వాగ్నర్ ఈతీర్మానాన్ని ధృవపరచాలి.

5 నెలలుగా జీతాలులేని బియెడ్ అభ్యర్థులు

సత్వరమే జీతాల చెల్లింపునకు ఉత్తర్వులు జారీచేయాలని ప్రభుత్వానికి శ్రీ వెంగళరావు విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెం 11

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ మండలి అధ్యక్షుడూ, శాసన సభ్యుడూ శ్రీ జె. వెంగళరావు ఈ కింది ప్రకటన చేస్తున్నారు:

"వర్తమాన విద్యాసంవత్సర కాలంలో హైదరాబాద్, మరియు వరంగల్‌లోని ప్రభుత్వ శిక్షణ కేంద్రాలలో 150 మంది ఉపాధ్యాయులు బి. ఎడ్. శిక్షణ పొందుతున్నారు. ఈ 150 మంది అభ్యర్థులలో 40 మంది ప్రభుత్వ పాఠశాలలనుండి, 35 మంది ఎయిడెడ్ స్కూళ్ళనుండి, మిగతావారు తెలంగాణా జిల్లాలలో జిల్లా పరిషత్తులనుండి డిప్యూటీ చేయబడ్డవారు. తత్సంబంధంగా ప్రభుత్వం ఉత్తర్వుల జారీలో జాప్యం జరిగిన కారణంగా గత 5 నెలలనుండి ఈ శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు జీతాలు చెల్లించబడలేదని నేనుభావిస్తున్నాను. అంతటి సుదీర్ఘ కాలంపాటు జీతాలు అందనందువల్ల ఈ ఉపాధ్యాయులు ఎదుర్కొనే ఇబ్బందులు ఎలాంటివో ప్రతి ఒక్కరూ అర్థంచేసుకోవచ్చు. వారిలో పలువురు అప్పులుచేయడం తత్ఫలితంగా ఆర్థికంగా ఎక్కువ నష్టాలకు గురికావడంలో ఆశ్చర్యమేమీలేదు.

ఉద్యోగ కాలపరిమితితో నిర్మిమిత్తంగా శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులందరికీ ఇబ్బందిలేకుండా పూర్తి జీతాలు చెల్లించడం సముచితమూ, న్యాయమూను. ఈ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడానికి సత్వర చర్యలు తైకొనవలసిందిగా ఖమ్మం జిల్లా పరిషత్తు ప్రభుత్వానికి సిఫారసు చేసింది. శిక్షణసాంతేటప్పుడు జీతాలు చెల్లించే విషయమై ప్రభుత్వ సంస్థలు మరియు ప్రభుత్వేతర సంస్థలు (జిల్లా పరిషత్తులు మొదలగునవి) లో పని చేస్తున్న ఉపాధ్యాయులమధ్య ఏర్పాటు ధోరణి కూడా అనారోగ్యకరం. పంచాయతీరాజ్ సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమర్థతపై తీవ్ర ప్రభావం పడుతుంది గత కొద్దికాలముగా ప్రతి ఏటా ఈ ఇబ్బంది మామూలే అయింది. ప్రభుత్వం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఈ కష్టాలను తొలగించడానికి శాశ్వత పరిష్కారం కనుగొనడం సముచితం. ప్రభుత్వం ఈ పరిస్థితిని మానవతాదృక్పథంతో పరిశీలించి, అన్ని సంస్థలకు చెందిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే విషయమై సత్వరంగా ఉత్తర్వులు జారీచేయవలసినదిగా నేను కోరుతున్నాను".

నందంబాకంలో శస్త్ర చికిత్సా పరికరాల కర్మాగారం

1965 ఏప్రిల్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తుందని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 11

నందంబాకంలో మద్రాసువద్ద శస్త్రచికిత్సా పరికరాల కర్మాగారం 1965 ఏప్రిల్‌లో ఉత్పత్తి ప్రారంభిస్తుందని ఈవేళ లోకసభలో పెట్రోలియం, రసాయనాల వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ తెలియజేశారు.

రష్యా నుండి పరికరాలు, యంత్రాలు చేరుతున్నాయనీ కర్మాగార నిర్మాణం వచ్చే ఏప్రిల్‌లో పూర్తవుతుందనీ 1963 అక్టోబర్ వరకూ ఈ కర్మాగారానికై జరిగిన ఖర్చు 1.26 కోట్లు అనీ కూడా కేంద్ర మంత్రి తెలియజేశారు.

వచ్చే 10 ఏళ్లకల్లా దేశంలో పస్తుల బాధలు ఉండవు

ప్రణాళిక "జాతీయం" కాదనే విమర్శకులు భారతీయులే కారని ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, డిసెం 11

వచ్చే పదేళ్ళకాలంలో ఆర్థిక రంగంలోనిఅడ్డంకులను దేశంఅధిగమించగలదని భారతఆర్థికమంత్రి శ్రీ టి.టి.కృష్ణమాచారి నిన్న లోకసభలో తమ ఆశాభావాన్ని వ్యక్తపర్చారు,

మధ్యాంతర ప్రణాళికా సమీక్షపై జరిగిన చర్చా సందర్భంలో శ్రీ కృష్ణమాచారి జోక్యంతీసుకొని పై విధంగా అన్నారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళికాంతానికల్లా దేశంలో నిరుపేదలూ, లేదా వార్తాక్యంచే బలముడిగిన వారెవ్వరూ పస్తులుఉండని విధంగా మనం తప్పకుండా ప్రయత్నించగలమనీ, ఎవ్వరూ అవిద్యావంతులుగా ఉండజాలరనీ శ్రీ కృష్ణమాచారి పేర్కొన్నారు.

ఈ ప్రణాళికను రద్దుచేయాలని వాదించినవారికి గట్టిగా సమాధానం చెపుతూ, "ముచిదికానీ - చెడ్డదిగానీ, లేదా మరో విధమైనదికానీ, ఈప్రణాళిక కొనసాగడానికే వచ్చింది" అని ఆర్థికమంత్రి ఉద్ఘాటించారు.

ఈ చర్చా సందర్భంలో తీవ్ర విమర్శలకు గురియైన ప్రణాళికాసంఘాన్ని ఆర్థికమంత్రి తమ 75 నిమిషాల ప్రసంగములో గట్టిగా సమర్థించారు.

జాతీయప్రణాళిక కాదనే వారు భారతీయులు కారు

ప్రణాళికలో కీలకాంశాలకు సంబంధించినంత మట్టుకు దానిలోని లోపాలకు పూర్తి బాధ్యత ప్రభుత్వంపైన్నాను ఉంచుతున్నానని, ప్రణాళికా సంఘంపై రుద్దడ లేదని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

ప్రణాళికపట్ల నిరాశాదృక్పథాన్ని ప్రసరించవలసిన అవసరం లేమీలేదని నొక్కిచెప్పుతూ, ఆర్థికాభివృద్ధికి సభలోని అన్నివర్గాల సహకారాన్ని ఆర్థిక మంత్రి కోరారు.

ఈ ప్రణాళిక జాతీయ ప్రణాళిక కాదన్న సూచనచేసిన విమర్శకులకు మంత్రి సమాధానమిస్తూ, ఇలా ప్రకటించారు:

దీన్ని జాతీయ ప్రణాళికఅని పిలువనివారు భారతీయులుకారు. పొరపాటువల్ల ఈ సభకు విచ్చేసిన విదేశీయులు"సజీవులైనవారికి, పుట్టబోయేవారికి లాభాలు చేకూర్చే ప్రణాళిక

కేంద్ర సమాచార శాఖ ప్రచురణలు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 11

రాజ్యసభలో శ్రీ ఆబిద్ అలీ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానముగా రేడియో సమాచార మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ సత్య నారాయణ సిన్హా తమ శాఖ వివిధ భారతీయ భాషలలోనూ, విదేశీభాషలలోనూ మొత్తం 34 వార, పక్ష, మాసపత్రికలు ప్రచురిస్తున్నదని తెలియజేశారు, భాషల వారీగా ఈ పత్రికల ప్రచురణకు సంబంధించిన వివరాలు ఇవి: ఇంగ్లీషులో 19, హిందీలో 17, ఉర్దూలో 2, తమిళ, తెలుగు, బెంగాలీ, గుజరాతీ, అస్సామీ, అరబిక్, పర్షియన్, ఇండోనీషియన్, పుష్టో, బర్మీ, టిబెటన్ చైనాభాషలలో ఒకటి.

తూర్పు జర్మనీకి అమెరికా గోధుమ

అమ్మకం లైసెన్సు మంజూరు

వాషింగ్‌టన్, డిసెం 11

తూర్పు జర్మనీకి 92 లక్షల డాలర్ల విలువగల గోధుమను అమ్మడానికి లైసెన్సును అమెరికా వాణిజ్యశాఖ మంజూరు చేసింది.

అమెరికా వాణిజ్యశాఖ కమ్యూనిస్టు దేశాలకు అమ్మడానికయి విడుదల చేసిన గోధుమలో చాలభాగము హంగేరికి పంపబడింది.

అవినీతిపరులైన అధికారులకు శిక్షాకేంద్రాలు

కాశ్మీరు రాష్ట్రంలో ఏర్పాటుకు నిర్ణయం

జమ్మూ, డిసెంబరు 11

కాశ్మీర్ రాష్ట్రములో అవినీతి నిర్మూలనకయి ఒక పరిశీలక సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నది. అవినీతి విధానాలను అనుసరించిన అధికారులను సన్మార్గానికి త్రిప్పే నిమిత్తం రెండు సాంఘిక నైతిక శిక్షా కేంద్రాలు కూడా ఏర్పాటుచేయబడుతాయి ఈ కేంద్రాలు జమ్ములోను, శ్రీనగర్‌లోను స్థాపిస్తారు.

దేశం మొత్తం మీద తొలిసారిగా నిన్న కాశ్మీరు రాష్ట్రంలో అవినీతి నిర్మూలన సప్తాహం ప్రారంభించబడినది. కాశ్మీరు ప్రధాని షంసుద్దీన్ ఈ సప్తాహోత్సవాన్ని ప్రారంభిస్తూ వైశేషాలు ప్రకటించారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ నందాతో సంప్రదించిన తర్వాతనే ఈ నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం గయికొన్నట్లు కూడా షంసుద్దీన్ తెలిపారు.

గుల్బర్గా, బెల్గాం వైద్య కళాశాలలు

విద్యార్థుల నుండి విరాళాలు సేకరించడానికి ప్రభుత్వానుమతి

బెంగుళూరు, డిసెం 11

గుల్బర్గా, బెల్గాములో ప్రయివేట్ సంస్థలవారు ఈ యేడాది స్థాపించిన వైద్యకళాశాలల్లో చేరుకోబడే మైసూరు రాష్ట్ర విద్యార్థుల నుండి రు. 3వేలు, మైసూరు రాష్ట్రేతర విద్యార్థులనుండి రు. 5వేలు విరాళాలు స్వీకరించడానికి మైసూరు ప్రభుత్వం అనుమతించింది.

నిన్న మైసూరు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విద్యా మంత్రి శ్రీ ఎస్. ఆర్. కాంతి ఈ విషయము ప్రకటించారు.

ఈ కళాశాలల్లో మైసూరు రాష్ట్రం వారికన్న మహారాష్ట్ర విద్యార్థులు, ఆంధ్ర విద్యార్థులు ఎక్కువసీట్లు సంపాదించారాఅన్న ప్రశ్నకు ఆయన జవాబిస్తూ రాష్ట్రేతర విద్యార్థులు కొద్దిమందే సీట్లు పొందారన్నారు.

దేశంలోకెల్ల అన్ని రాష్ట్రాలకన్న ఎక్కువ సంఖ్యలో మైసూరు రాష్ట్రములో 15 ఇంజినీరింగ్ కాలేజీలు, 29 పాలిటెక్నికులు (రెండు మహిళల పాలిటెక్నికులు) ఉన్నాయి.



కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి - జిల్లా సాంగ్లి.

బ్రాంచి ఆఫీసు:- కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
338/2 & 3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్- (ఆం. ప్ర.)

ప్రిటోరియాలో భారతీయ మహిళలపై దౌర్జన్యాలు

ప్రిటోరియా, డిసెం 11

ప్రిటోరియా ప్రభుత్వ కేంద్ర స్థానమైన యూనియన్ భవనాల ముందు నిన్న 600మంది భారతీయ మహిళలు ప్రదర్శనలు జరుపగా ఆ ప్రదర్శనలు భగ్నపరచడానికి దక్షిణాఫ్రికా పోలీసులు, పోలీసు కుక్కలు మీదికివచ్చి దౌర్జన్యాలు జరుపగా అనేకమంది భారతీయ మహిళలు గాయపడ్డారు, మరికొందరికి చీరెలు చిరిగిపోయాయి.

దక్షిణాఫ్రికాలో భారతీయులు ప్రస్తుతం ఉంటున్న ఇళ్ళుపదిలి వారికోసం ప్రత్యేకించబడిన ప్రాంతాలకు తరలి వెళ్ళాలని చట్టం చేయబడింది. ఈ "మాపల్లె చట్టం" పట్ల నినసనగా ప్రదర్శనలు జరిపి ఈ చట్టంవల్ల భారతీయులకు కలిగే కష్టనష్టాలను గురించి ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రధాని హెన్రిక్ వెర్వోర్డుకు దరఖాస్తు ఇవ్వడానికి భారతీయ మహిళలు నిన్న ప్రదర్శనలు జరిపారు.

"భారతీయ మండలి" ఏర్పాటు చేయడానికి దక్షిణాఫ్రికా అంతటి నుండి పిలిపించబడిన పందమంది భారతీయ నాయకులతో దక్షిణాఫ్రికా ప్రభుత్వాధికారులు చర్చలు ప్రారంభించిన తొలి సమావేశానికి భారతీయ వ్యవహారాల మంత్రి డబ్ల్యు.ఏ. మాలీ నిన్న అధ్యక్షత వహించాడు. ఈసమావేశం సందర్భంగానే ట్రాన్స్‌వాల్ నలుమూలలనుండి భారతీయ మహిళలువచ్చి ప్రదర్శనలు జరిపారు. ఈ మహిళలు ప్రయాణాలు చేస్తున్న కార్లను పోలీసులు మార్గావరోధాలు కల్పించి అటకాయించారు.

ముందుగా ప్రస్తుతానికి ఈ భారతీయమండలి ఏర్పాటవుతుంది. తర్వాత క్రమంగా ఈ మండలికి ఎన్నికలు జరిగి శాసనాధికారులు, పరిపాలనాధికారాలు మండలికి ఇవ్వబడుతాయి. ప్రస్తుతానికి ఈ మండలికి 15 గురిని మంత్రియే నామినేట్ చేశాడు.

హైదాబాద్-ఎ

శుక్రవారం డిసెంబరు 13

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని: యాదగిరి లక్ష్మీనృసింహ సుప్రభాతం, 6-55 సూక్తి ముక్తావళి: ఖురాన్ - ఇ - షెరీఫ్ 7-00 తె-వా, 7-15 గాంధీ మార్గము 7-30 టి. ఎన్. రాజరత్నంపిళ్ళై, నాదస్వరం 7-45 బాపూరావ్: ఖయాల్, బాబ్ సాహెబ్ దీక్షిత్:తబ్లా, 8-00అం-వా, 8-15 దేశభక్తి గేయాలు: బృంద గానం 8-30 సీతా కృష్ణ స్వామి: వీణ 9-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడ నుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండిరిలే),1-00 వనితావాణి, [విజయవాడ నుండి రిలే] 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 మరాటీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 గాంధీవర్ (ఉర్దూ), 7-45 కర్ణాటక సంగీత కచేరీ, (మద్రాస్ నుండి రిలే, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15ఉ-వా, 9-30 బదరీనాథ యాత్ర రూపకం, 9-45 బాపూరావ్ : ఖయాల్, బాబ్ సాహెబ్ దీక్షిత్ : తబ్లా 10-30 అం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదాబాద్-బి

కడప

262.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు (హైదరాబాదు మాత్రమే)

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-10 జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం, 2-00 వాతావరణ సూచన, గాత్రకదంబం 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కం. (మద్రాస్ నుండి రిలే), 9-15 భారత్ - చైనా భూతం, 9-25 విరామ సంగీతం, 9-45 సీతా కృష్ణ స్వామి: వీణ, 10-35 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి, జనగణమన.

విజయవాడ

(857.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, [హైదరాబాద్ నుండి రిలే], 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము 7-30 ఎస్. గోపాల రత్నం, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గేయాలు, [హైద్రాబాద్ నుండి రిలే], 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 మాధ్యమిక పాఠశాలలనుచూచిపద్దాం-అరకు లోయ రూపకం. 12-10 భారత దేశ : చైనాభూతం, 12-20 గానసుధ, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి, స్త్రీల కార్యక్రమం, మల్లెమనతోటలో గేయచక్రభ్రమణం సీరియల్ నాటిక 4వ భాగం, కోడూరి కౌసల్యాదేవినవలకు, రేడియో అనుసరణ: సత్య, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, గ్రామీణరేడియోగోష్ఠి ప్రణాళికా పురోగతి - భూ సంరక్షణ 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, బావగారి కబుర్లు, 7-30 జయభేరి : రూపకం, (మద్రాస్ నుండి రిలే, 7-45 సంగీత కచేరి, మద్రాస్ నుండి రిలే), 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 భారత్-చైనా భూతం, 9 25 స్వరలహరి, 9-30 నాటిక, (హైద్రాబాదు నుండి రిలే), 9-45 ఎస్. గోపాలరత్నం, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి,

ఆక్టాయ్ విధింపునకు పలువురు శాసనసభ్యుల వ్యతిరేకత

మున్సిపాలిటీల సమగ్ర బిల్లుపై అసెంబ్లీలో చర్చ

హైదరాబాద్, డిసెం 11

ఆక్టాయ్‌పన్ను విధింపునకు జిల్లాల పురపాలక సంఘాలకు అధికారం ఇచ్చే ప్రతిపాదనను ప్రతిపక్ష సభ్యులే కాక కాంగ్రెసు శాసనసభ్యులూ - నిశితంగా విమర్శించారు. జిల్లా మున్సిపాలిటీల సమన్వయబిల్లుపై నిన్న సాయంత్రం రాష్ట్ర శాసనసభలో చర్చజరిగినప్పుడు డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవ నాయక్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.

శ్రీ కొత్తూరు సీతయ్య గుప్త ప్రసంగిస్తూ ఇటీవల మున్సిపల్ అధ్యక్షుల మండలి సమావేశమయినప్పుడు కూడా ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి సహితం ఆక్టాయిపన్ను విధింపునకు వ్యతిరేకమయిన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారని అన్నారు.

రాష్ట్రంలోని పురపాలక సంఘాలన్నీ ఆక్టాయిపన్ను వసూలు చేసేందుకు అవకాశంకల్పించేక్లాజును ఈబిల్లు నుండి తొలగించనట్లయితే, ఆక్టాయి పన్ను విధింపువల్ల వ్యాపార మాంద్యం నెలకొనిపోగలదనే భయాన్ని వ్యక్తపరుస్తూ, ఈ సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంకూడా తప్పదని శ్రీ సీతయ్యగుప్త హెచ్చరించారు.

శ్రీయుతులు రాజమల్లు, గొప్పిడి గంగారెడ్డి, కాకాని వెంకటరత్నం పి. నర్సారెడ్డి, యం. రామగోపాల్ రెడ్డి, టి. కె. ఆర్. శర్మకూడా ఈ క్లాజును తీవ్రంగా నిరసించారు.

చేనేత కార్యకర్త శ్రీ యస్. శ్రీరాములు ఆకస్మిక మృతి

హైదరాబాద్, డిసెం 11

హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘ కార్యాలయములో చిరకాలంగా పనిచేస్తున్న, ప్రముఖ కార్యకర్త శ్రీ యస్. శ్రీరాములు (40) ఈనెల 6వ తేదీన స్కూటర్ ప్రమాదములో, శిరస్సుపై బలమైన గాయములు తగిలి 8వ తేదీన రాత్రి వరకు స్పృహతప్పివుండి ఆకస్మికంగా మరణించారు. వీరికి ఆర్గురు సంతానంఉంది. ఆయన మరణంపట్ల తీవ్రసంతాపమును తెలుపుతూ కార్యాలయ సిబ్బంది 9వ తేదీనమౌనప్రార్థనలు జరిపింది.సంతాప సూచకంగా ఈరోజు, కేంద్ర సంఘం, జోనల్ సెంటర్, నేత ప్రింటింగ్ ప్రెస్, నేత పత్రిక కార్యాలయములు మూసివేయబడినవి. అంత్యక్రియలు 9వతేదీ సాయంత్రం జరిగినవి.



హిందీ ఆర్టు కాలేజీ వృత్త్యుత్సవపోటీలు

హైదరాబాదు ఓరియంటల్ కాలేజీకి రోలింగ్ షీల్డు

హైదరాబాద్, డిసెం 11

హిందీ ఆర్టు కాలేజీ (హైదరాబాద్) విద్యార్థుల సంఘంచే డిసెంబరు 7న తేదిన అంతర్ కళాశాలల హిందీ వక్తృత్వ పోటీలు ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణాదత్ అధ్యక్షతన జరిగినవి. శ్రీమతి సుమాన్ లత సంఘి, కుమారి సంతోష్ వరాల, డాక్టర్ విష్ణుస్వరూప్ న్యాయనిర్ణేతలుగా పనిచేశారు. జంటనగరాలలోని 12 కాలేజీలకు చెందిన 24 గురు విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు.

హైదరాబాద్ ఓరియంటల్ కాలేజీ రోలింగ్ షీల్డు గెలుచుకున్నది. హిందీ ఆర్టు కాలేజీకి చెందిన కుమారి శశి ముదిరాజ్‌కు ప్రథమ బహుమతి, ఓరియంటల్ కాలేజీకి చెందిన శ్రీ మురళీధరుకు రెండవ బహుమతి, సికింద్రాబాదు పెయింట్ రాయల్‌సిస్ కాలేజీకి చెందిన కుమారి గీతారేఖ మరియు నిజామ్ కాలేజీకి చెందిన శ్రీ సత్యప్రకాశ్ పాండేకు తృతీయ బహుమతులు ఇవ్వబడినవి. విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ ఉదయసింగ్ మేహాకృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రామాధికారుల మూక ఉమ్మడి రాజీనామాలపై రెవెన్యూ మంత్రివ్యాఖ్య

హైదరాబాదు, డిసెం 11

కర్నూల్ జిల్లాలో ఆదోని మరియు ఆలేరు తాలూకాలలో గ్రామాధికారుల మూక ఉమ్మడి రాజీనామా అకాలముగా జరిగిందని రెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నిన్న శాసనమండలిలో ప్రకటించారు. శ్రీ డి. వి. సుబ్బయ్యశాస్త్రి తెచ్చిన కాల్ అటెన్షన్ తీర్మానానికి మంత్రి సమాధానం చెపుతూ అన్నారు.

పని మాంద్యం వల్లా, ద్రవ్యదుర్వినియోగంవల్లా సబ్ కలెక్టరు రాజాంపేటలోని కొందరు గ్రామాధికారులను సస్పెండు చేశారనీ, ఆయనకు ఆ అధికారాలున్నాయనీ మంత్రి అన్నారు. అపైన వారు అప్పీలు చేసుకోగా కలెక్టరుశిక్ష తగ్గించారు.

ఆదోనీ, మరియు ఆలూరు గ్రామ అధికారులు ఈ సమస్యపై ఆందోళన చెందారనీ, మూకుమ్మడి రాజీనామాలు సమర్పించారనీ మంత్రి పేర్కొన్నారు.

ఏడెన్ ఫెడరేషన్‌లో అత్యవసర పరిస్థితి

ఏడెన్, డిసెం 11

ఏడెన్ విమానాశ్రయంలో నిన్న ఉదయంజరిగిన బాంబుప్రయోగసంఘటన తరువాత ఏడెన్ ఫెడరేషన్ అంతటా గతరాత్రి అత్యవసర పరిస్థితిని ఫెడరల్ సుప్రీం కౌన్సిల్ ప్రకటించింది.

తటస్థ విధానానికి చైనా బద్ధ శత్రుత్వం

ఆఫ్రికారాజ్యాలు గమనిస్తూనే ఉన్నాయని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, డిసెం 11

తటస్థ విధానానికి చైనా మొదటి నుంచీ బద్ధ శత్రువనీ, ఆ దేశపు విధానాల అంతరార్థం, దాని నిజస్వరూపములో ఆఫ్రికా రాజ్యాలు కనిపెడుతూనే ఉన్నవనటానికి తగిన ఆధారాలు ఉన్నవని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అన్నారు.

విదేశ వ్యవహారాలకు సంబంధించిన పార్లమెంటరీ కమిటీ సాధారణ సమావేశంలో నిన్న మధ్యాహ్నం కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ ఈ విషయం పేర్కొన్నారని తెలుస్తున్నది.

అలీన రాజ్యాల సమావేశ ప్రతిపాదనను అపకీర్తిపాలు చేయాలన్న ఆశయంతో పాకిస్థాన్ చైనాతో చేయి చేయటం, భారత చైనా తగాదా, ఈ సందర్భంలో చైనాకు పాకిస్థాన్ ఎంత వరకు మద్దతును ఇస్తుందనే విషయవ[illegible] ఆఫ్రికా దేశాలకు "చౌ" పర్యటన మొదలగు హావభావములపై తీసమావేశములో ప్రధానిని ప్రశ్నించారు.

చైనా సిద్ధాంతమంతా అలీనతకు వ్యతిరేకమేనని, అందువలన చౌఎన్ ఆఫ్రికా పర్యటన, సహజంగా [illegible] ఉద్దేశ అక్కడ వారికి కూడా తెలిక్కించటానికి చేసే ప్రయత్నమే అయి ఉంటుందని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆక్రమిత కాశ్మీర్‌లో పాక్ చర్యలు, వివిధ దేశాలలో భారతదేశానికివ్యతిరేకంగా పాక్ దుష్ప్రచారంపై కూడా సభ్యులు ప్రధానిని ప్రశ్నించారు.

మనకు వ్యతిరేకంగా పాకిస్థాన్ తన దేశంలోను బయట ప్రచారంచేయటం, యుద్ధవిరమణ రేఖకు ఆవలి వయిపు 10 వేల మందికి తుపాకులు పంచడమనే కన్న ముఖ్యమైనదని ప్రధాని తెలిపారు.

సి. టి. వుడ్ స్లీపర్స్‌కు టెండర్

సైజు 4'×6"×4" ల సి. టి. వుడ్ స్లీపర్సు 7500 సరఫరాకు టెండర్లు కోరబడుచున్నవి. ఈ కలప సీజనుకు తగియుండునట్లు, పగుళ్లు లేకుండా వుండవలెను. పనికిరాని స్లీపర్లన్నిటిని నిరాకరించి వెంటనే విడిగాతీసివేయించబడును. ప్రతిస్లీపర్‌కు రేటు పక్కర్ నగరి సెంట్రల్ రైల్వే ఎఫ్. ఒ. ఆర్. ప్రకారం ఉండవలెను. ఇతర ఏ రేటయిన అంగీకరించబడదు. టెండర్ ఒక నెల వరకైన కనీసం బాగా వుండవలెను. పైన పేర్కొనబడిన మొత్తాన్ని టెండర్ తేదీనుండి వారానికి 1000 స్లీపర్ల చొప్పున సప్లయి చేయవలెను. టెండర్ ఫారములులేవు. మీ స్వంత కాగితములపై వారి టెండర్‌ను మేనేజింగ్ డైరెక్టరు అడ్రసు వారు కవరుపైన "స్లీపర్లకు టెండర్లు" అని పేర్కొని 18-12-1963 లోపున పంపవలెను. టెండర్ వెంట కోరబడిన డిపాజిట్ పైకం రు. 2000/- మరియు నమూనా స్లీపర్ పంపించవలెను.

ఫతేమైదాన్ రోడ్
హైదరాబాద్ (ఆం. ప్ర.)

పర్చేజ్ ఆఫీసర్
నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

22-12-63 న ఇల్లు వేలం

కుత్బీగూడ (ఇసామియా బజార్‌వద్ద)లో గల ఒక ఇంటిని వేలంలో అమ్మదలచియున్నాము. స్థలవైశాల్యం 988 చ. గ. ప్లింత్ వైశాల్యం సుమారు 2,000 చ. అ. నిర్మాణం జాక్ ఆర్చ్. గ్యారంటీగా పెద్దభాగము ఖాళీ స్వాధీనం యివ్వబడును. మహారాష్ట్రులు, ఇతర శాకాహార వ్యక్తుల పరిసరములలో గలదు.

ఈ అవకాశాన్ని పోగొట్టుకొనకండి :

షా అండ్ కంపెనీ,
(సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్)
హిమాయత్‌నగర్ పోస్టాఫీసు ఎదుట
లిబర్టీరోడ్, హైదరాబాద్-29
ఫోన్: 35848

(Kiran)

సురక్షితమైన దుర్గంధమును పోగొట్టగల సింథాల్ టాయిలెట్ పౌడరుతో ఒక సుందరమైన చేతి రుమాలు

ముడ్డుగొలిపే ముంగురులు, పెద్ద పెద్ద కళ్లు, తొలి సూర్యునివంటి చిరునవ్వు. తప్పట్లు కొట్టే చిరుచేతులు... అటువంటి పాపని ముద్దించకుండా వుండేది ఎలా? అంతేకాక-వుండనే వుంది-గోద్రెజ్ సింథాల్ టాయిలెట్ పౌడరు G-11* తో.

బిడ్డమీద, సింథాల్ టాయిలెట్ పౌడరు జల్లండి. సౌఖ్యకరమైన నిల్కువలె మృదువైన దాని సువాసనకు బిడ్డ మురిసిపోవడం చూడండి. సింథాల్ లోగల G-11 - మృదుత్వాన్నీ, తాజాతనాన్నీ, ఉల్లాసంతో పాటు, వంటి దుర్గంధాన్ని దూరం చేస్తుంది ... చమట పొక్కులను, ఒరవులను రానీయదు.

కేవలం గోద్రెజ్ సింథాల్ టాయిలెట్ పౌడరులోనే G-11 వుంది. G-11గల సింథాల్ సబ్బుతో స్నానంచేసాక వాడితే ఫలితం రెండింతలు అవుతుంది.

వివేకవంతురాలైన తల్లికి-తన బిడ్డకు సింథాల్‌లో సంరక్షణ చేయడం ముఖ్యమని తెలుసు.

గోద్రెజ్ ఉబటం

సౌందర్య సాధనములకు పేరెన్నికగన్నది

*"G-11 అంటే ఏమిటి?" అనే ఉచిత శిక్షణ పుస్తకంకోసం, గోద్రెజ్, బొంబాయి-11 అనే చిరునామాకు రాయండి.

*ఎల్. జి.పేటన్ ఎట్ సి. ఎస్. ఎ. వారి ట్రేడు మార్కు.

CTP 7/11-63 (25 cm x 3) TEL

హై టెన్సైల్ వైర్ ఉపయోగించుటవల్ల

ముందుగా నొక్కబడిన కాంక్రీట్ పైప్‌లకు సాంప్రదాయకంగా వాడబడుచుండే ఆర్.సి.సి. పైప్‌లకు మధ్య ఎంతోవ్యత్యాసం కలుగుచున్నది. పైప్ చుట్టూ వైర్ చుట్టుకొనబడుటవల్ల కాంక్రీట్‌నకు కలిగించబడే నొక్కబడిన ఒత్తిడి ఏ పరిశీలనయందైనా సంభవించే అత్యధిక టెన్సైల్ ఒత్తిడిని అతిక్రమించును. ముందుగా నొక్కబడిన కాంక్రీట్ పైప్‌ల, అదే గోడ మందములో తయారైన ఆర్.సి.సి. పైప్‌లకు పోల్చిచూడగా అంతకంటె ఎక్కువ భాగా అత్యంత పరిశీలన ఒత్తిడులకు నిలచును. ఈ దిగువ సదుపాయములనుకూడా కలిగించును, ఉక్కు, సిమెంటు, నరవరా, ఇసుకలో అడా మరియు వగులుకుండా వుండే అత్యధిక ప్రమాణంగల మన్నిక.



ది ఇండియన్ హ్యూమ్ పైప్ కం. లిమిటెడ్.
వాల్‌చంద్ గ్రూప్ సంస్థలు.
కన్‌స్టక్షన్ హౌస్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి-1



ఎక్కడవిన్నా, ఎచ్చటచూచినా, రాజ్యంపిక్చర్స్ నర్తనశాల చిత్రమే. తప్పకచూడండి!

దర్శకుడు: కె. కామేశ్వరరావు

అంజలి:సికింద్రాబాద్ :: బసంత్:హైదరాబాద్ నవయుగ

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-30

రేపు మధ్యాహ్నం 12-0 గం॥ గొప్ప విడుదల

హరిశ్చంద్ర తారామతుల ఔదార్యం, కష్టదశ, త్యాగచరిత్ర భారతీయ సంస్కృతి సంప్రదాయాలలో మహోత్తమాధ్యాయం.

ఆదర్శ్ లోక్ బారి:

హరిశ్చంద్ర తారమతి

దర్శకత్వం: ఆదర్శ్. పాటలు: ప్రదీప్ సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారెలాల్.

తా: పృథ్వీరాజ్, హెలెన్, తివారి, బి. యన్. వ్యాస్, జైమాల.

ప్రభాత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారము 4 ఆటలు: 12-0, 3-15, 6-30, 9-30. ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

ప్రభాత్- హైదరాబాద్ నందు రేపు మ॥ 12-0 గం॥ ఆట: నాంపల్లి వ్యాయామశాల భవన నిర్మాణ సహాయార్థం ప్రదర్శన గలదు.

మేజస్టిక్-జాల్నా —రావ కృష్ణా పిక్చర్స్ రిలీజ్.

రేపు మధ్యాహ్నం 12-15 కు గొప్ప విడుదల

ఈ సంవత్సరపు ఉత్తమ వినోద చిత్రం

యుగ్ ఛాయాస్:

హాలిడే ఇన్ బాంబే

తా: విజయచౌదరి, శశికపూర్, రాజేంద్రనాథ్, ధుమల్.

దర్శకత్వం: పి. ఎల్. సంతోష్. సంగీతం: యన్. దత్తా

అశోక్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

—మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్.

రేపు మధ్యాహ్నం 12-15 గం. గొప్ప విడుదల

అత్యద్భుత సాహసోపేతమైన సన్నివేశములతో నిండిన ఉత్తమగాథా చిత్రం.

ఫిలిమ్‌డమ్ సమర్పించు: అనార్కలి

నిర్మాత మరియు దర్శకుడు: కె. ఆసిఫ్. సంగీతం: సి. రామచంద్ర. పాటలు: రాజేంద్రకృష్ణ.

తా: బాల్‌రాజ్, పద్మిని, దుర్గాఖోటే, లలితాపవార్, ధుమల్, సి. ఎస్. చౌదరి, దేవ్ ఆనంద్, మధుబాల, సురయ్యా, మారుతి.

నౌరంగ్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N.s Narotham Reddy
M A. for the Golkonda Publication Ltd at Golkonda
Printing Press, Hyderabad AP.

అస్సాం సరిహద్దు ప్రాంతంలో పాక్ దుండగుల కాల్పులు

షిల్లాంగ్, డిసెంబరు 11

తూర్పు పాకిస్తాన్ సాయుధ దుండగులు, అస్సాం రాష్ట్రానికి చెందిన ఐక్య ఖాసియా, జయింతి పర్వతప్రాంతాలలోని తేయాకు తోటలోనికి అక్రమంగా చొచ్చుకొనివచ్చి కాల్పులు జరిపినట్లు నిన్న రాత్రి ఇక్కడకు తెలియవచ్చింది. నిన్నకూడ కాల్పులు కొనసాగుతునే ఉన్నవని అధికార వార్తలు ధ్రువపరుస్తున్నవి.

అస్సాం సరిహద్దులపై ఉన్న మనగస్తీ దళాలు ఆత్మరక్షణకు కాల్పులు జరిపి సరిహద్దును దాటివచ్చిన దుండగులను తిప్పికొట్టినవని కూడా తెలియవచ్చింది.

మన రక్షణ దళాలపై కొందరు పాక్ దుండగులు నాటుబాంబులను విసిరారని కూడా తెలుస్తున్నది.

పాకిస్తాన్ దురాక్రమణ చర్యలవలన ఏర్పడిన పరిస్థితిపై నిన్న ఇక్కడ సమావేశమై మంత్రిమండలి చర్చలు జరిపింది.

రెండు దేశాలమధ్య సరిహద్దు రేఖ ఈ తోటనడుమగా వెళ్ళుతుంది. సరిహద్దు సూచించేందుకు ఇరుపక్షాల ఆమోదంతో కొన్ని స్తంభాలు పాతి ఉన్నవి. టీ తోటలో కొంత భాగం భారత ప్రాంతంలో ఉన్నది.

జాతీయరక్షణ పరిషత్తు

సైనిక, నౌకాదళ ప్రవేశ పరీక్షా ఫలితాలు

న్యూఢిల్లీ, డిసెం 11

జాతీయరక్షణ పరిషత్తులో సైనిక, నౌకాదళ విభాగాల 31 వ శిక్షణ తరగతులలో ప్రవేశం నిమిత్తము యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషను నిర్వహించిన వ్రాత పరీక్ష, రక్షణ మంత్రిత్వశాఖకు చెందిన సాయుధ దళాల సెలక్షను బోర్డు జరిపిన ఇంటర్వ్యూల ఫలితాలనుబట్టి 242 మంది అభ్యర్థులను ఎంపికచేసినట్లు యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషను పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ఆ జాబితాలో క్రింది అభ్యర్థులు వున్నారు. కె ఎన్. రావు, ఎస్. రామగోపాల్, పి. రంగారావు, ఎల్.ఎస్. రెడ్డి, బి.కె. రావురెడ్డి, ఎస్.ఎస్. కృష్ణమూర్తి, ఎస్. హరి రావు, వి.వి. శివరావు.

సెలవు పర్యటనకై వస్తున్న ఇద్దరు అవివాహితులకు వసతి కావలెను

సంప్రదించండి:

ఫోన్: 72837

శ్రీ నాథ్ లేక శ్రీ గౌతమ్.

తక్కువ ఖరీదు తపాలా బిళ్లల వాడకం

బొంబాయి, డిసెంబరు 11

ప్రజలు పోస్టుద్వారా పంపే ఉత్తరాలూ, బంగీలూ మొదలైన వాటిపైన తపాలా రుసుముగా ఒకటి, రెండు పైచ్చు విలువైన తపాలా బిళ్ళలను అంటించడానికి బదులు, తక్కువ విలువైన తపాలా బిళ్ళలను పైచ్చు సంఖ్యలో అంటిస్తున్నారని తపాలా అధికారుల దృష్టికి వచ్చింది. తపాలా బిళ్ళల వెనుక వాడుకచేసే జిగురు పదార్థాన్ని విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసి వస్తోందనీ, పైచ్చు ఖరీదైన తపాలా బిళ్ళకు బదులు స్వల్ప ఖరీదు తపాలా బిళ్ళలను అధికంగా వాడుకచేయడంవల్ల, ఎక్కువ విదేశమారక ద్రవ్యం నష్టమవుతుందనీ, అంతేగాక ఆ తపాలా బిళ్ళలన్నిటిపైనా ముద్రలువేయడానికి అనవసరంగా కాలహరణమవుతోందనీ పోస్టు మాస్టర్ జనరలు కార్యాలయం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

అందువల్ల దేశ ప్రయోజనాల దృష్ట్యానూ, టపాలు త్వరితంగా బట్వాడా అయ్యేటట్లు చూసేందుకుగాను ప్రజలు తాము పోస్టుచేసే ఉత్తరాలూ, బంగీలపైతపాలా రుసుముకూ సరిపోయేటట్లు, వీలైనన్ని తక్కువ తపాలా బిళ్ళలను అంటించాలని కూడా ఆ కార్యాలయం కోరుతోంది.

రాజధానిలో అంతర్ కళాశాల

(మొదటి పేజీ తరువాయి)

వాలలో ప్రదర్శింపబడే నాటకాలలో కొన్నింటిని విద్యార్థులే వ్రాసినందుకు తమ సంతోషాన్ని అభివ్యక్తపరిచారు.

"నిత్యజీవితంలో కవిత్వం" అను అంశంపై శ్రీ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ వ్యావహారికంలో ఉన్న మాటలు, సామెతలు, పలుకుబడులను తీసుకొని వేమన కవిత్వం వ్రాశాడనీ, ఆయన కవితా వస్తువులు మామూలు మనిషిలో నుంచి, మట్టిలో నుంచే ఆవిర్భవించాయని సోదాహరణముగా పేర్కొంటూ, నిత్యజీవితంలో కవిత్వం ఉందనీ నిర్ధారించారు. శ్రావ్యమైన కంఠంతో వేమన పద్యాలను గానంచేసి సదస్యులను ఆనందడోలికలో ముంచెత్తారు. ఈ సెవన్ స్టారు సిండికేట్‌ను "సప్తనక్షత్ర మండలముగా" తాము నిర్వచిస్తున్నామన్నారు సి. నా. రె.

"సంస్కృత-సమకాలికనాటకాలు" అను అంశంపై శ్రీ ఉషశ్రీ గంభీరముగా ప్రసంగిస్తూ సమాజప్రతిబింబమే సాహిత్యం ఉద్దేశ్యము కారాదని సాహితీ పరులను హెచ్చరించారు. ఒక లక్ష్యం, ఒక ఆదర్శంవైపు జనజీవితాన్ని మళ్ళించడమే సాహిత్య ప్రయోజనమనీ నిష్కర్షగా చెప్పారు శ్రీ ఉషశ్రీ. సంస్కృత నాటకాలనుండి సమకాలిక నాటకాలవరకు మానవీయ భావమే ప్రాధాన్యం వహిస్తున్నదనీ అభిభాషించారు.

కార్యదర్శి శ్రీ జి. రామకృష్ణ వందన సమర్పణం చేశారు. కిళంబి సోదరీమణుల నృత్యారసహృదయాలను తన్మయం చేసింది. అనంతరం జరిగిన నృత్య పోటీలలో పెక్కు కళాశాలలు పాల్గొన్నాయి. ఈ ఉత్సవాలు ఇంకా ఆరురోజులపాటు జరుగుతాయి.

పన్నెండు సంవత్సరాలుగా దిగ్విజయంగా నిర్వహింపబడిన అఖిల కళాశాలల ఆంధ్రాభ్యుదయోత్సవాలు ఆబాలగోపాల హృదయాలపై చెరగని ముద్రవేశాయి. పెక్కు కళాశాలల విద్యార్థులు అపూర్వమైన సంరంభంతో ఈ ఉత్సవాలను నిర్వహించేవారు. కానీ ఈసారి సెవన్ స్టారు సిండికేట్ నిర్వహిస్తున్న అంతర్ కళాశాలల సాంస్కృతికోత్సవాల తీరువేరు. తొలినాటి ఉత్సవానికి హాజరైన విద్యార్థి ముఖవర్చస్సుల్లో సజీవకళ, సమధిక సురంభం దృగ్గోచరం కావడంలేదనీ అయినప్పటికీ కొంతమంది యువకులు అట్టి మహత్తర కృషికి తిరిగి పూనుకొనడం విశేషమనీ అప్పటి ఉత్సవాలను నిర్వహించి నేడు ఉన్నత పదవులను అధిష్ఠించి ఉన్న ప్రముఖులు మా ప్రతినిధితో ప్రస్తావించారు నిర్లిప్తంగా.

మరో ఇద్దరు మహారాష్ట్ర వాది గోమంతక అభ్యర్థుల గెల్పు

పాణజీ, డిసెం 11

మప్యూకా, మార్కయీ నియోజక వర్గాల మండి కూడా మహారాష్ట్రవాది గోమంతక అభ్యర్థులు గెలుపొందినట్లు నేటి ఉదయం ప్రకటించబడింది. వీరు ముగ్గురితో పోటీచేసి గెలుపొందారు.

ఈ రెండు నియోజక వర్గాల్లోనూ కాంగ్రెసు అభ్యర్థులు, మప్యూకాలో ఒకస్వతంత్రుడు, మార్కయీంలో ఇరువురు స్వతంత్రులు డిపాజిట్లు కోల్పోయారు. గోవా ఎన్నికల తొలి వివరాలు వేరుగా ఇవ్వబడ్డాయి).

చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలంలో సహకారోద్యమవిధానం

ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశములో చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 11

సమాజ వికాస, సహకారమంత్రిత్వ శాఖ నియమించిన నిర్వహణ బృందాలు, ఈనెలాఖరిలోగా తమ నివేదికలను సమర్పించినప్పుడు, సహకారోద్యమములో ప్రస్తుత తీరుతెన్నులను గురించి విశదమవుతుంది. చతుర్థప్రణాళికలో సహకారోద్యమము విషయములో అనుసరించవలసిన విధాన నిర్ణయానికి అదే ప్రాతిపదిక అవుతుంది.

సమాజ వికాస,సహకార మంత్రిత్వ శాఖకు సంబంధించిన పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సమావేశంలో కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రిత్వశాఖమంత్రి శ్రీ ఎస్. కె. డే ఈ విషయమే చెప్పినట్లు తెలుస్తున్నది. వ్యవసాయోత్పత్తి రంగములోనూ, మన ఆర్థిక జీవన వ్యవస్థలోనూ, ఈ సహకారోద్యమము క్రమంగా ప్రాతిపదిక కావాలనీ సహకార సంఘాలు ప్రయివేట్ రంగము, పబ్లికు రంగాలను సమానస్థితిలో ఉంచగలిగే వ్యవస్థలు కావాలనీ శ్రీ డే చెప్పారు. ఈ ప్రాథమిక లక్ష్యాన్ని కనుగుణ్యంగా చతుర్థ ప్రణాళికా కార్యక్రమాలు రూపొందించుకోవాలనీ, అదేసమయములో ఈ నిర్వహణ బృందాల నివేదికలనుబట్టి ఈ సహకారోద్యమ విషయములో విశదమయ్యే లోటుపాట్లనూ హెచ్చుతగ్గులనూకూడా తెక్కలోకి తీసుకోవాలనీ అన్నారు.

వాడకందారుల కేంద్ర సహకార విక్రయశాల

అనతికాలంలో శీఘ్ర అభివృద్ధి

న్యూఢిల్లీ, డిసెం 11

వాడకందారుల సహకార విక్రయశాలల ఏర్పాటు నిమిత్తము కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రారంభించిన పథకం క్రింద దేశంలో ఇప్పటి వరకు 140 చోట్ల విక్రయశాలలు, 2172 ప్రాథమిక విక్రయశాలలు నెలకొల్పబడినాయి. 50,000 పైచిలుకు జనాభాగల అన్ని నగరాలలోనూ, పట్టణాలలోనూ 1963 64వ సంవత్సరాంతంలోగా ఈ కేంద్ర పథకం క్రింద మొత్తం 200 చోట్ల విక్రయశాలలు, 4000 ప్రాథమిక విక్రయశాలలు నెలకొల్పడానికి ఉద్దేశించబడింది. దేశంలో అన్ని రాష్ట్రాలలోనూ త్రిపుర, ఢిల్లీ, మణిపూరులవంటి కేంద్రపాలిత ప్రాంతాలలోనూ వాడకందారుల సహకార విక్రయశాలలు ఏర్పాటుఅయ్యాయి.

ఈ సహకార విక్రయశాలలు అన్నింటిలోనూకలిపి సగటున నెలసరి అమ్మకం రూ. 2 కోట్ల వరకు ఉంటున్నదని అంచనా. ఈ పథకం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రూ. 10 కోట్ల మేరకు ఆర్థిక సహాయము చేస్తుంది. వాడకందారుల సహకార సంఘాల ద్వారా పంపిణీచేసే నిమిత్తం దిగుమతి అయ్యే కర్పూరంలో ఏటా 15 శాతం కేటాయించాలని ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఇటీవల ఒక నిర్ణయం చేసింది.

సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారంపై తీవ్ర చర్చలు

న్యూఢిల్లీ, డిసెం 11

సిరాజుద్దీన్ వ్యవహారం దానికి సంబంధించిన ఇతర సమస్యలపై గేశీయాంగ శాఖామంత్రి శ్రీ జి.యల్.నందాపై లోకసభలో నేడు ప్రశ్నలవర్షం కురిపించారు.

భారతీయగనులశాఖ డైరెక్టరు, శ్రీ దివాన్ ఇంట్లో రెండుసార్లు సోదాచేయబడిన సంగతీ, శ్రీ కె.డి. మాలవీయ ఆయన మాజీకార్యదర్శి శ్రీ ఆర్.డి.గుప్త ఇళ్లలో సోదా జరిగిన విషయం తెలుసుకొనదలచినట్లు, నేడీ సమస్యను చర్చకు తెచ్చిన శ్రీ యస్.యన్. ద్వివేదీ కోరారు.

ఇళ్ళ సోదా

సిరాజుద్దీన్ కంపెనీ ఖాతాలలో ఎక్కించబడిన నమూనా కారే శ్రీ దివాన్ ఇంట్లో పట్టుబడినట్లయితే దానిని శ్రీ దివాన్ శ్రీమతి మాలవీయ ఉపయోగించుకుంటున్న పక్షములో రజువుదొరికిన తరువాతకూడా శ్రీ దివాన్‌నుఎందుకు ఉద్యోగంనుండి తొలగించలేదో తెలుసుకోదలుచుకొంటున్నానని పి.యస్.పి. నాయకుడు శ్రీ ద్వివేదీ ప్రకటించారు.

ఇళ్లు సోదా చేసిన సంగతి తనకు తెలియదని హోం శాఖలో స్టేట్ మంత్రి శ్రీ హజార్‌నవీజ్ చెబుతుండగానే శ్రీ నందా కలుగచేసుకొని "నాకుతెలిసినంతవరకు సోదామాత్రం జరిగి"నదన్నారు.

శ్రీ దివాన్‌ను తాత్కాలికముగా ఉద్యోగంనుండి తొలగించటం జరిగిందని ఆ తరువాత శ్రీ హజార్‌నవీజ్ శ్రీ ద్వివేదీకి తెలియజేశారు.

ఐ.ఏ.ఎస్. అధికారుల సస్పెన్షన్

ఐ.ఏ.ఎస్, అధికారులను తాత్కాలికముగా పదవినుంచి తొలగించేపని కేంద్రప్రభుత్వముదేకాన, రాష్ట్రప్రభుత్వము చేయకూడదని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు చెప్పినప్పటికీ, ఒక ఐ.ఏ.ఎస్. అధికారి దోషి అనడానికి అధారం ఉన్నప్పటికీ కేంద్రప్రభుత్వం అతనిని పదవినుండి ఎందుకు తొలగించలేకపోయిందో తెలియడం లేదని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ యన్.జి. రంగా విమర్శించారు.

క్రిమినల్ ప్రాసిక్యూషన్‌కు సంబంధించినంతవరకు స్పెషల్ పోలీసుశాఖ దర్యాప్తు జరుపుతున్నదనీ, దర్యాప్తు అయినతరువాత ప్రాసిక్యూట్ చేయగలదని శ్రీ హజార్నవీస్ అన్నారు.

ఇక పదవి నుండి తొలగింపును గురించి అది కేంద్రం చేయవచ్చుననీ లేకుంటే అలా చేయవలసినదిగా రాష్ట్రాన్ని కోరవచ్చునని శ్రీ హజార్నవీస్ తెలియజేశారు.

శ్రీ మహావీర్ త్యాగి విమర్శ

గేశీయాంగశాఖామంత్రి సమాధానము ఆశ్చర్యకరంగా ఉన్నదనీ, కేసు విచారణలో ఉన్నప్పుడు అధికారులను తాత్కాలికంగా ఉద్యోగంనుండి తొలగించకపోవడం గేశీయాంగశాఖ ఆచారంగా పెట్టుకొన్నదేమో తనకర్థము కావడం లేదని శ్రీ మహావీర్ త్యాగి అన్నారు.

అధికారులను తాత్కాలికముగా ఉద్యోగం నుండి తొలగించకపోవటమన్న ప్రసక్తేలేదనీ తప్పకుండా తొలగించవలసినదే కానీ ఎవరు తొలగించాలన్నదే సమస్య అని శ్రీ హనుమన్నాపీస్ అన్నారు.

శ్రీ ద్వివేదీ మరి ముగ్గురు అధికారులకు ఈ వ్యవహారముతో ప్రమేయం ఉన్నట్లు ప్రస్తావించారు.

శ్రీ నందా సమాధానం

శ్రీ నందా సమాధానమిస్తూ సమాచారము సేకరించబడేటప్పుడు, ప్రాసిక్యూషన్ చేయవచ్చునని ధ్రువపరచుకొనేందుకు బహుశా దర్యాప్తు జరుగుతుండవచ్చుననీ ప్రాసిక్యూషన్ సమయము వచ్చినప్పుడుకానీ అవసరమైతే అంతకుముందుగానీ తొలగింపులు జరగాలని అన్నారు.

ఈ వ్యవహారములో సంబంధము ఉన్న కొందరి చేష్టలను జస్టిస్ శ్రీ ఎస్. కె. దాస్ తమ నివేదికలో ప్రస్తావించిన మాట వాస్తవమాయనీ ఈ విషయములో ప్రభుత్వమొక ప్రత్యేక విచారణ సంఘాన్ని నియమించాలనుకున్నదాయని శ్రీ హెచ్.వి. కామత్ ప్రశ్నించగా ప్రస్తుతము సమస్యలో ఇది చర్చనీయాంశము కాదని సభ ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు.

కోర్టులో కేసు

అంతకుపూర్వము ద్వివేది ప్రశ్నకు సమాధానమిస్తూ సెల్సుటాక్సుశాఖకు చెందిన ఒక అధికారిపైన, పూర్వము గనులు, ఇంధనాలశాఖమంత్రికి ప్రయివేటు కార్యదర్శిగా ఉండి, ప్రస్తుతము న్యాయరల్ గ్యాస్ కమిషన్ సహాయ కార్యదర్శిగాఉన్న శ్రీ నయ్యర్‌పైన, న్యాయస్థానాలలో కేసులు పెట్టటము జరిగినదనీ, మొహమ్మద్ సిరాజుద్దీన్ అతని మేనల్లుడు ఎం. కె. రహమాన్ కూడా ప్రాసిక్యూట్ చేయబడినారని తెలియజేశారు.

ఇద్దరు అధికారులు తాత్కాలికముగా ఉద్యోగాలనుండి తొలగి పబడినారు.

(మొదటి పేజీ తరువాయి)

పదితులను తిరిగి రెండన గ్రేడు పండితులుగా నియమించవచ్చని తదితర సర్దుబాట్లు చేయబడినాయన్నారు.

అనర్హులైన ఉపాధ్యాయుల నియామకం ఇక జరుగదు

మరో సప్లిమెంటరీకి సమాధానమిస్తూ, అర్హత పొందని ఉపాధ్యాయులు రాష్ట్రంలో చాలా మంది ఉన్నారనీ, ఒక తెలంగాణాలోనే దాదాపు 12 వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారనీ చెప్పారు.

ప్లానింగ్, పంచాయతీరాజ్ మంత్రులు విద్యామంత్రులు మధ్య నిన్న జరిగిన ఒక సమావేశంలో అనర్హులైన ఉపాధ్యాయులవ్వరినీ తీసివేయరాదనీ అయితే అట్టి వ్యక్తులందర్నీ ఉద్యోగంలో ఉంచుకొని, తగువిధంగా శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించబడింది. భారత ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడానికి సంకల్పించిందనీ, రాష్ట్రప్రభుత్వం అట్టి లాభాన్నిపూర్తిగా పొందగలదనీ విద్యామంత్రి శ్రీ రాజు అన్నారు.

ఏకేలా నియమింపబడుతున్న అనర్హులైన ఉపాధ్యాయుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నందున, ఇక ముందు అనర్హులైన ఉపాధ్యాయులను నియమించరాదని నియామక అధికారులకు ఆదేశించడానికి తాము నిర్ణయించుకొన్నామని శ్రీ రాజు చెప్పారు.

నేటి రాత్రి

తమ ఎన్నికప్రకారం బాలికల వివాహం చేసుకోదలచిన బాలురకు

నసీర్ హుసేన్స్ సంగీతమయ చిత్రం:

ఫిర్ వొహీదిల్ లాయాహూఁ

(ఈస్టుమన్ కలర్)

తా: జాయ్‌ముఖర్జీ, ఆషాపారిఖ్, రాజేంద్రనాథ్, ప్రాణ్, వాస్తి, తబస్సుం, వీణ.

రచన, నిర్మాణం, దర్శకత్వం నసీర్ హుసేన్.

సంగీతం: ఒ. పి. నయ్యర్. పాటలు: మజ్రూ.

రాయల్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

ఆటల సమయంలో అడ్వాన్సు బుకింగ్.

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

దిగువ సదాహరించిన పనికి రవాణాకాంట్రాక్టు పెనిలు, కార్టింగ్ ఏజంట్ల నుండి కమీషనర్‌కు అడ్రసుచేస్తూ దిగువ సూచకం చేసిన వారి కార్యాలయానికి 18-12-1968 సా॥ 3-0 గం॥ లోపు అందునట్లుగా సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సా॥ 4-0 గం॥ తెరువబడును.

టెండర్లు పరిశుభ్రంగా, అర్థమయ్యేటట్లు వ్రాయవలెను. తక్కువ టెండర్ అంగీకరించుటకు మున్సిపల్ కమీషనర్ బాధ్యత వహించరు. టెండర్ షెడ్యూల్‌ను మున్సిపల్ కార్పొరేషన్ ప్రైజరినుండి పొందవచ్చును.

వరుస సంఖ్య	పని పేరు	పైకం	డిపాజిట్ పైకం 2½%	పూర్తి చేయవలసిన గడువు
1.	షాబాద్ సిమెంటు ఫ్యాక్టరీ నుండి దారుషఫా మున్సిపల్ కార్పొరేషన్ స్టోర్స్‌కు (750 టన్నుల) సిమెంటు తీసుకొనిపోవుట.	29,250/-	730/-	2 నెలలు

రాయ్ షంషీర్ బహాదూర్
సిటీ ఇంజనీర్,
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

రేపు సా॥ 2-30 కు మ్యాట్నీతో గొప్ప విడుదల

రాజపుత్ర రాణాల ప్రతాపాలు, మొగల్ పాదుషాల వన్నాగాలు,
భారత భూమిని కురుక్షేత్రంగా ఎలా కల్లోలపరిచిందీ చూడాలంటే

నాలుగేండ్లుగా లక్షల ఖర్చుతో తయారయిన

సింధూర్ పిక్చర్స్ వారి:

చిత్తూర్ రాణీ పద్మిని

—: తెలుగు :—

తా: శివాజీగణేశన్, వైజయంతిమాల, రాగిణి, హెలెన్, నంబియార్, బాలయ్య.

దర్శకత్వం: చిత్రపు నారాయణమూర్తి.

రచన: శ్రీశ్రీ — సంగీతం: చంద్రం, సూర్యం — కళ: శేఖర్

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-0, 9-30

—వాడి ఫిలిమ్స్ విడుదల.